17
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
31 శుక్రవారం, మే 2024 పేజీలు: 08

# అప్పగించిన కౌంటింగ్ విధులను చిత్తశుద్ధితో బాధ్యతాయుతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి యం.అభిషిక్త్ కిషోర్



రాయచోటి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా అప్పగించిన కౌంటింగ్ విధులను చిత్తశుద్ధితో బాధ్యతగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి యం.అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని స్పందన హాలులో... నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, ఏఆర్ఓ లు, వివిధ శాఖల జిల్లా నోడల్ అధికారులు, రెవిన్యూ సిబ్బంది తదితరులతో కౌంటింగ్ ప్రక్రియలో భాగంగా వివిధ అంశాలలో అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలు, తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సమావేశం నిర్వహించారు.

## అన్ని శాఖల్లోనూ అదే తీరు

## పరపతి ఉన్న వారికే రెడ్ కార్పెట్

## సేవలు కావాలంటే చెప్పులు అరగాల్సిందే

## రికమండేషన్లు, పరపతికే ఓటు వేస్తున్న అధికారులు




8 లో

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: సామాన్యులకు ప్రభుత్వ కార్యాలయాల్లో సేవలు అందడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం పరపతి ఉన్నవారికి, రికమండేషన్ ఉన్నవారికి, రాజకీయ నాయకులకు మాత్రమే ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు చకచకా కొనసాగుతున్నాయని, సామాన్యుల గోడు మాత్రం ఎవరు పట్టించుకోవడంలేదని, ఇదేమని ప్రశ్నిస్తే తిరిగి వారిపైనే అధికారులు చర్యలు తీసుకునే పరిస్థితి ఉందని పలువురు తెలియజేస్తున్నారు. ముఖ్యంగా పోలీస్ శాఖ, రెవిన్యూ శాఖ తో పాటు ఇతర శాఖలో కూడా ఇదే తీరు. పోలీస్ శాఖలో అయితే తమకు అన్యాయం జరిగింది సారు అని సామాన్యులు నెత్తి నోరు బాదుకుంటున్న అవతలవారికి కొంచెం పరపతి ఉంటే చాలు ఇంక ఫిర్యాదు ఇచ్చిన వారికి చుక్కలు కనిపిస్తాయి. తిరిగి ఫిర్యాదు చేసిన వారిని ప్రశ్నించే పరిస్థితి అనేక సందర్భాల్లో చూస్తున్నాం. ఇటీవల ఒక కిడ్నాప్ విషయంలో ఒక వృద్ధురాలి కిడ్నాప్ విషయంలో కూడా ఇదే తంతు జరిగింది. కొందరు వ్యక్తులపై వృద్ధురాలు ఫిర్యాదు చేస్తే ఫిర్యాదు చేసిన వారిని కాకుండా వృద్ధురాలిని స్వయంగా కొందరు బెదిరించి అక్కడి నుండి వెళ్లిపోవాలని, లేదంటే తాము భద్రత ఇవ్వలేమని చెప్పడం, అవతల వారితో కాంప్రమైజ్ అవమని చెప్పడం చూస్తే మరి సామాన్యులకు జరుగుతున్న మంచి ఏమిటో ఇట్టే అర్థమవుతుంది. ఇలా ఒకటి కాదు రెండు కాదు ఎన్నో సందర్భాలలో జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా, అక్కడినుండి ఆ ఫిర్యాదు క్రింది స్థాయిలోకి వచ్చిన క్రింది స్థాయి అధికారులు మాత్రం చాలావరకు సామాన్యుల విషయంలో స్పందిస్తున్న తీరు బాధాకరంగా మారుతుంది. మరి నాయకులకు, పరపతి ఉన్న వారికో ఇస్తున్న విలువ సామాన్యులకు ఎందుకు ఇవ్వడం లేదని, తమకు న్యాయం పొంది అర్హత లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. పరిస్థితి ఇలా ఉండడంతోనే చాలామంది పోలీస్ స్టేషన్ కి వెళ్లాలంటేనే భయపడిపోతున్నారు అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అని చెప్తున్న అది కేవలం అన్ని ఉన్నవారికి తప్ప సామాన్యులకు కాదని అనేక సంఘటనలు నిరూపిస్తున్నాయి.

### రెవిన్యూ శాఖలోనూ ఇదే తీరు

పోలీస్ శాఖతో పాటు రెవెన్యూ శాఖలోనూ అధికారులకు సామాన్యులు అంటే అసలు నచ్చదు. తమకు అనుకూలంగా ఉండేవారికి, అన్న దండలు ఉండేవారికి రాత మర్యాదలు చేసి సేవలు చేసే రెవెన్యూ శాఖ సామాన్యులను మాత్రం నిబంధనలు పేరు చెప్పి అష్ట కష్టాలు పెడుతుంటారు. ఉదాహరణకు రాజకీయ నాయకుల పని అయితే వెంటనే చేస్తూ, సర్వేలు చేయిస్తూ వారికి సేవలు చేసే అధికారులు సామాన్యులు మాత్రం దరఖాస్తు చేసుకొని నెలలు గడుస్తున్నా పట్టించుకునే పరిస్థితి లేదు. అలాగే వందల ఎకరాలు నాయకులు బహిరంగంగానే ప్రభుత్వ భూములను కబ్జా చేసుకుని సాగు చేసుకుంటూ అమ్ముకుంటున్న ఎవ్వరు పట్టించుకోరు. అదే సామాన్యుడు ఎవడైనా ఒక్క సెంటు గాని ఆక్రమిస్తే మాత్రం ఎక్కడ లేని విధి ధర్మం, నిబంధనలు, కేసులు రెవెన్యూ అధికారులకు గుర్తుకొస్తాయి. మరి అధికారులు జీతం తీసుకుంటూ కేవలం పెద్దలకు సేవలు చేస్తూ పేదలను మాత్రం చిన్నచూపు చూస్తున్నారు. ఇలా చాలామంది నాయకులు, పెద్ద పెద్ద వారికి స్వామి భక్తిని చాటి బాగానే వెనకేసుకున్నారు. ఇప్పటికే అనేకమంది తాహసిల్దార్ల తో పాటు వీఆర్వోలు కూడా అనేకమంది కోట్లకు పడగలెత్తడమే కాకుండా, తమ కుటుంబ సభ్యుల పేర్లతో భారీగానే భూములను కాజేశారు. మరి రెవిన్యూ శాఖలో పెద్ద దొంగలకు

# శరవేగంగా నగరవనం

### అధికారులు అందుబాటులోకి - వేగంగా పనులు పూర్తి చేస్తున్న అధికారులు

### సర్వాంగ సుందరంగా ముస్తాబు - అత్యంత ఆకర్షణీయంగా ఏర్పాట్లు



రాజంపేట, మేజర్‌న్యూస్: రాజంపేట పట్టణంలో ప్రజలకు ఆటవిడుపుగా, పిల్లలతో కలిసి కొంత సమయం గడిపేందుకు సరైన పార్కులు గాని, వసతి కానీ లేవు. అయితే ఆ కొరతను తీర్చేందుకు ప్రభుత్వం రాజంపేట నుండి రాయచోటికి వెళ్లేదారిలో ఎస్సార్ పాలెం సమీపంలో నగరవణాన్ని సిద్ధం చేస్తుంది. అత్యంత ఆహ్లాదకరంగా, పచ్చని చెట్ల మధ్య పిల్లలు పెద్దలు సేదతీరేలా, ప్రతి ఒక్కరూ ఎక్కడ తమ సమయాన్ని వెచ్చించి ఆహ్లాదకరంగా గడిపేందుకు అవసరమైన అన్ని హంగులను సిద్ధం చేస్తున్నారు. రాజంపేట 10 కిలో మీటర్ల దూరం ఉన్న ప్రజలకు పట్టణ సమీపంలో ఎటువంటి ఉపయోగకరమైన పార్కులు గాని, ఆటవిడుపు స్థలాలు కానీ లేకపోవడంతో ప్రభుత్వం నగరవనాన్ని ఏర్పాటు చేసి అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు వేగంగా పనులు కొనసాగిస్తుంది. ఇప్పటికే చాలా వరకు పనులు పూర్తయి, ఆఖరి దశలో తుదిమెరుగులు దిద్దుకుంటుంది. కడప తిరుపతి లాంటి పట్టణాలలో ఉన్న నగరవనం ఇప్పుడు రాజంపేట ప్రజలకు అందుబాటులో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేస్తుండడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడైనా విహారయాత్రకు వెళ్లాలన్న, లేదా బంధువులతో కలిసి ఆహ్లాదకరంగా గడపాలన్న ఈ నగరవనం రాజంపేట ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది. మరి అతి త్వరలో అందుబాటులోకి రానున్న ఈ నగరవణాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకుని, ఆహ్లాదంతో పాటు వినోదాన్ని కూడా పొందాలని అధికారులు కోరుతున్నారు.

# పాత కక్షలతో మామిడి చెట్ల నరికి వేత



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు మండలంలోని రెడ్డివారిపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న కస్తూరి శ్రీనివాసులు నాయుడుకు చెందిన 25 మామిడి చెట్లను గత రాత్రి గడికోట విశ్వేశ్వర్ నాయుడు అతను అనుచరులతో పూర్తిస్థాయిలో జెసిబి యంత్రంతో పీకి వేసినట్లు సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందింది. ఈ సందర్భంగా సి.ఐ. టి.బాబు, ఎస్సై డాక్టర్ నాయక్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టి కేసు నమోదు చేస్తున్నట్లు వారు తెలిపారు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా వీరు ఇరువురికి పాత కక్షలు ఉన్నాయని ఆ స్థలములోని 35 సెంట్లు భూమి వ్యవహారం చిలికి చిలికి గాలివాన కావడంతో ఎట్టకేలకు పగ పెంచుకున్న గడికోట విశ్వేశ్వర్ నాయుడు జెసిపి యంత్రంతో చెట్లను పీకి వేశారని పోలీసులు విచారణ చేపట్టి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

# జిల్లా జూనియర్ బాలుర ఫుట్ బాల్ జట్టు ఎంపిక



మదనపల్లె, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జూనియర్ బాలుర ఫుట్ బాల్ జట్టు ఎంపిక జరిగింది. ఈ ఎంపికకు జిల్లా నలుమూలల నుండి 70 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో తుది జట్టుకు 22 మంది ఎంపిక అయ్యారు.వీరికి శుక్రవారం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మదనపల్లెలో క్యాంప్ నిర్వహిం చడం జరుగుతుందని అసోసియేషన్ సభ్యులు దిలీప్, మురళీధర్, మహేంద్ర తెలిపారు.ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో పాల్గొనడం జరుగుతుం దన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

# టిడిపి నాయకులు కట్టమీది నాగలి రమా కృష్ణారెడ్డి మృతి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు అత్యంత సన్నిహితుడు, ఆప్తుడు కృష్ణారెడ్డి కట్టమీది కృష్ణారెడ్డి (డిపో కృష్ణారెడ్డి) గురువారం తెల్లవారుజామున సర్వారెడ్డి పల్లె గ్రామంలోని ఆయన స్వగృహం నందు నిద్రలోనే తుది శ్వాస విడిచారు. కృష్ణారెడ్డి టిడిపి చేపట్టే అన్ని కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనటమే కాకుండా, ప్రతి సంవత్సరం టిడిపి ప్రతిష్టాత్మకంగా చేపట్టే మహానాడు కార్యక్రమంలో అధ్యక్షునికి నాగలి బహూకరించటం ఆనవాయితీగా వస్తోంది. ఆయన మృతి వార్త తెలుసుకున్న పలువురు టిడిపి నాయకులు ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున ఆయన స్వగృహం వద్దకు చేరుకొని నివాళులర్పించారు. శనివారం కృష్ణారెడ్డికి టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుతో అపాయింట్మెంట్ ఉన్నట్లు, అయితే గురువారం తెల్లవారు జామున ఆయన తుదిశ్వాస విడువగా, టిడిపి శ్రేణులు, ఎన్టీఆర్ అభిమానులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. రామకృష్ణారెడ్డి మృతి పట్ల టీడీపీ నేత చంద్రబాబు సంతాపం, రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన చంద్రబాబు.

## వెలుగు పాఠశాలలో మల్టిపుల్ స్క్లెరోసిస్ డే



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని అమ్మచెరువు మిట్ట నందు వెలుగు ప్రత్యేక పాఠశాలలో మల్టిపుల్ స్క్లెరోసిస్ డే మదనపల్లె మండలం కోళ్ల బైలు పంచాయతీ అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు ప్రత్యేక పాఠశాలలో గవర్నమెంట్ అఫ్ ఇండియా,మినిస్ట్రీ అఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ మరియు నేషనల్ ట్రస్ట్ వారి ఆదేశాల మేరకు గురువారం మల్టిపుల్ స్క్లెరోసిస్ డేను జరుపుకోవడమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి విచ్చేశారు. వెలుగు సిబ్బంది స్వీటీ మాట్లాడుతూ ప్రతి ఏడాది మే 30న ప్రపంచ మల్టిపుల్ స్క్లెరోసిస్ దినోత్సవం (వరల్డ్ మల్టీపుల్ స్కలేరోసిస్ డే)గా పాటిస్తారని, ఈ వ్యాదితో బాధపడుతున్న వారిని ఆదుకోవడానికి, వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ఈ రోజుకు ఉన్న ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. మల్టిపుల్ స్క్లెరోసిస్ (ఎంఎస్) అనేది కేంద్ర నాడీ వ్యవస్థను దెబ్బతీస్తుందన్నారు. కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.

# భక్తులలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

### వాసవిక్లబ్, వనిత క్లబ్ అధ్యక్షులు ఏ.శ్రీనాథ్,ఏ.జ్యోతి వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : హనుమాన్ శోభా యాత్రను పురస్కరించుకొని అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలోని వాసవి క్లబ్ మరియు వాసవి వనితా క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా పట్టణ పురవీధుల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీలో పాల్గొన్న భక్తులకు రెండువేల మజ్జిగ ప్యాకెట్లను అందజేసినట్లు వాసవి క్లబ్ అధ్యక్షులు శ్రీనాథ్,వనిత క్లబ్ అధ్యక్షరాలు ఏ.జ్యోతిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల పట్టణంలో జరిగిన పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా మజ్జిగ పంపిణీని ఏర్పాటు చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు, శ్రీ హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమాలలో భక్తుల దాహార్తిని మజ్జిగ రూపంలో తీర్చడం జరిగిందన్నారు. వాసవి క్లబ్,వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో ప్రజా హితం కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్స్ అధ్యక్షులు ఏ.శ్రీనాథ్,ఏ.జ్యోతి,వాసవి క్లబ్ కార్యదర్శి అమరనాథ్,కోశాధికారి ఆర్.లక్ష్మి దీపక్,జిల్లా పిఆర్ఓ కె.ప్రభాకర్ శెట్టి,వేల్వాలూరి వెంకటేష్ బాబు,క్లబ్స్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సీసీ భవాని శంకర్ సేవలు మరువలేనివి : ఏపీఎం గంగాధర్



ములకలచెరువు, మేజర్ న్యూస్ : తంబళ్లపల్లె మండలంలో ఐకెపి (వెలుగు) మహిళా సంఘాల నిర్వహణలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ గా భవాని శంకర్ చేసిన సేవలు ప్రశంసనీయమని ఏపీఎం గంగాధర్ కొనియాడారు. గురువారం కార్యాలయంలో సిసి భవాని శంకర్ పదవీ విరమణ కార్యక్రమం మహిళా సంఘాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భవాని శంకర్, సత్య లక్ష్మి దంపతులను పూలమాలలు, దుశ్శాలువులతో సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఐకెపిలో ఎంతోమంది సీసీలు వచ్చారు కానీ భవాని శంకర్ మహిళా సంఘాల రుణాలు మంజూరు, చెల్లింపులు, ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో ఆయనకు ఆయనే సాటని కొనియాడారు. ఐకెపిలో నిజాయితీ అధికారిగా మహిళా సంఘాలలో ఆర్థిక చైతన్యానికి కృషి చేసిన భవాని శంకర్ భవిష్యత్తులో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఇతర మండలాల ఏపీఎం హరినాథ్, ఏపీవో అంజనప్ప, ఇంజనీర్ రామన్న, డీఎంజీ లు శ్రీనివాసులు, శివ, మల్లయ్య, సిసిలు ఆదిలక్ష్మి, అంశీరా బేగం, సుబ్బరామ్, పుష్పావతి, రమేష్, శ్రీనివా సులు, రమణ, రెడ్డప్ప, ఆంజనేయులు, రెడ్డమ్మ, శేషుబాబు, రామచంద్ర, వెంకటస్వామి, నటరాజ, ఆంజనేయులు, అరుణ్ కుమార్, కృష్ణమూర్తి, సంఘమిత్రలు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

# పోరాటమే సీఐటీయూ నినాదం

రాజంపేట, మేజర్ న్యూస్ కార్మిక, కర్షక, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడటమే సిఐటియు నినాదం అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ తెలిపారు. సీఐటీయూ 54 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం ఆర్టీసీ బస్టాండ్ వద్ద జెండా ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్వేలి రవికుమార్ మాట్లాడుతూ 1970 మే 30వ తేదీన ఆవిర్భవించిన సిఐటియు కార్మికుల స్థితిగతులు, జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు, పీడిత, శ్రామిక జనావళి ఐక్యత కోసం నిరంతరంగా కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యదర్శి విజయలక్ష్మి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు లక్ష్మీదేవి, ప్రసాద్, రమణ, ఆటో యూనియన్ నాయకులు నందకిషోర్, సుదర్శన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జెండా ఆవిష్కరణ



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పట్టణ సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ సిఐటియు 1970లో ఏర్పాటై 54సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రొద్దుటూరు సిఐటియు ఆఫీసు వద్ద సిఐటియు జెండా ఆవిష్కరణ చేశారు. సిఐటియు కార్మికుల పక్షాన దేశంలో రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ కార్మికులకు అండగా నిలుస్తున్నది కార్మికుల కోసం సిఐటియు అనేక సందర్భాల్లో జైళ్లకు పోవడం జరిగిందన్నారు. కేంద్రంలో బిజెపి ఏర్పడి పది సంవత్సరాలు ఈ కాలంలో కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, కార్మిక చట్టాలన్నీ రద్దు చేయడం జరిగిందన్నారు. కార్మికులు ప్రాణాలు వదిలి సంపాదించుకున్న కార్మిక చట్టాలని నాలుగు గోడులుగా విభజించి కార్మికుల కడుపు కొట్టిందని, ఈరోజు కూడా కనీస వేతనాలు అమలు జరపడం లేదన్నారు. సుప్రీంకోర్టు చెప్తా ఉంది 26,000 ఇస్తే గాని కార్మికుల కుటుంబాలు మనుగడ సాగించలేవని పౌష్టికాహారం తినాలంటే వారికి 26 వేల రూపాయలు వేతనాలుఇవ్వాలి, తక్కువ వేతనంతో కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారు ప్రభుత్వ సంస్థలన్నీ కారు చౌకగా పెట్టుబడిదారులకు అమ్ముతా ఉంటే ఇక్కడ ఉన్నటువంటి రాజకీయ పార్టీలు వాటిని నిలువరించడంలో చేతులెత్తారని అన్నారు. కార్మికులతో పెట్టుకున్న ప్రభుత్వాలు ఎక్కడ బతికి బట్ట కట్టవని అన్నారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి బి విజయకుమార్ అంగన్వాడి యూనియన్ కార్య దర్శి సుబ్బలక్ష్మి అధ్యక్షులు రాణి మున్సిపల్ యూనియన్ కార్యదర్శి సాల్మన్ అధ్యక్షులు చంటి మెడికల్ రిప్స్ యూనియన్ కార్యదర్శి రామలింగారెడ్డి అధ్యక్షులు నరసింహారెడ్డి ఆటో యూనియన్ కార్యదర్శి శేఖర్ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ముంతాజ్ బేగం పట్టణ అధ్యక్షులు సర్వేశ్వరి బాబు చెన్నారెడ్డి కోశాధికారి రాఘవ రవి మోహన్ విశ్వనాథ్ పాల్గొన్నారు.

# పెన్షన్లు బ్యాంక్ అకౌంట్లలోకి జమ : ఎంపీడీవో కృష్ణమూర్తి



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ : తంబళ్లపల్లె మండలంలోని వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్లను డిబిటి ద్వారా వారి బ్యాంకు అకౌంట్లలో జమ చేయనున్నట్లు ఎంపీడీవో కృష్ణమూర్తి తెలిపారు. గురువారం ఆయన సచివాలయ ఉద్యోగులతో జరిగిన సమీక్షలో మాట్లాడుతూ మండలంలోని మొత్తం 6310 పెన్షన్లలో 4625 మందికి డిబిటి ద్వారా వారి అకౌంట్లో జమతోపాటు మిగిలిన 1685 మంది పెన్షన్ లబ్ధిదారులకు జూన్ 5వ తేదీ లోపు ఇంటింటికి తిరిగి పంపిణీ చేయడానికి సచివాలయ సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు. పెన్షన్లు పంపిణీలో ఎలాంటి సమస్య ఎదురైనా తన దృష్టికి తేవాలని సకాలంలో పంపిణీకి సహకరించాలన్నారు. సచివాలయ పరిధిలోని గ్రామాలలో తాగునీరు సమస్యలు, పారిశుధ్య సమస్యలు, అంటువ్యాధులపై నిఘా ఉంచి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమీక్షలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యుత్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి



పెండ్లిమర్రి మేజర్ న్యూస్ : విద్యుత్ సిబ్బంది ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలందించాలని సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్. రమణ కోరారు. గురువారం వేలూరుపాడు, నంది మండలం గ్రామాలలో ఆయన పర్యటించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో విద్యుత్ ఫిర్యాదుల పరి ష్కారానికి తగు చర్యలు తీసుకొని ప్రతి ఫిర్యాదును సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆయన సూచించారు. విద్యుత్ బకాయిలను సక్రమంగా వసూలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వేలూరుపాడు గ్రామంలో పగటిపూట వెలుగుతున్న వీధి దీపాలను గమనించి ఆయన సిబ్బందిని మందలించారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

### జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఖాజా మోయిద్దీన్





పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పట్టణం లోని నగరిగుట్ట పట్టణ ప్రాథమిక వైద్యాశాల పరిధిలోని పెద్ద రంగాపురం సచివాలయం వాసవి కాలనీలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ ఖాజా మోయిద్దీన్ ఆధ్వర్యంలో గర్భస్థ పూర్వ మరియు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం (పీసీ%ఏ%పి.ఎన్.డి.టి యాక్ట్ ) మరియు అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ పై గురువారం సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ ఖాజా మోయిద్దీన్ మాట్లాడుతూ నేటి సమాజంలో ఆడబిడ్డ నే దేశ అభివృద్ధికి దోహద పడుతోందని, అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రానిస్తున్నారు అని, ఈ సృష్టి కి మూలం ఆడబిడ్డనే కారణం కావున లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, చేయించుకోవడం నేరం అన్నారు. అడల్ట్ బీసీజీ అనగా 18 సంవత్సరాలు నిండి 60 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు రక్తపోటు, మధుమేహం లాంటి దీర్ఘ కాలిక వ్యాధులు కలిగిన వారు ఈ బీసీజీ వాక్సిన్ తప్పనిసరిగా వేయించుకోవాలని, ఈ వాక్సిన్ వేసుకోవడం వలన క్షయ వ్యాధి వచ్చి, మందులు వాడిన వారికి క్షయ వ్యాధి పునరావృతం కాకుండా అలాగే క్షయ లేని వారికి భవిష్యత్‌లో క్షయ బారిన పడకుండా కాపాడుకునేందుకు ఈ వాక్సిన్ తప్పనిసరిగా వేయించుకోవాలని ప్రజలకు వివరించారు, డిప్యూటీ డెమో రమణమ్మ మాట్లాడుతూ ఆడబిడ్డ మగ బిడ్డ పుట్టుకకు కారణం మగవారే అని తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఏఎన్ఎం సునీత, ప్రశాంతి, ఆశా కార్యకర్త పద్మావతి ప్రజలు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో పోలీస్ యాక్ట్ 30, 144 సెక్షన్ : సీఐ





ములకలచెరువు, మేజర్ న్యూస్ : తంబళ్లపల్లె నియోజకవర్గంలో సార్వ త్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా కొనసాగు తున్న ఎన్నికల కోడ్ సందర్భంగా పోలీస్ యాక్ట్ 30 తో పాటు 144 సెక్షన్ అమలులో ఉన్నట్లు సీఐ తమ్మిశెట్టి మధు తెలిపారు. గురువారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా 4వ తేదీ వరకు అల్లర్లు, గొడవలు చేయరాదని నలుగురు ఒక చోట చేరి రాజకీయపరంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కఠినంగా వ్యవహ రించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎన్నికల కౌంటింగ్ పూర్తయిన తర్వాత రాజకీయ పార్టీల ర్యాలీలు, ఊరేగింపులు,బాణసంచా పేలుళ్లు పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. ప్రజలు ఎన్నికల నియమ నిబంధనలకు అనుగు ణంగా పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావరణం ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.

# ముమ్మరంగా విద్యుత్ పనులు



వీరబల్లి మేజర్ న్యూస్: మండ ల పరిధిలోని గ్రామ పంచాయతీ లలో నూతనంగా జరుగుతున్న విద్యుత్ స్తంభాల పనులు వేగవం తంగా జరుగుతున్నాయి .ప్రస్తుతం ఆయా గ్రామాల పరిధిలో ఉన్న ట్రాన్స్ఫార్మర్లు కింద అటు వ్యవ సాయానికి ఇటు గ్రామాలలో ఉన్న త్రాగునీటి మోటార్ల కొరకు ఒకే ట్రాన్స్ఫార్మర్ ఉండడంతో పలు సమస్యలు తలెత్తుతూ వస్తూ ఉం డేవి. ప్రస్తుతం పనులు వేగంగా జరుగుతున్నట్లు తెలుస్తుంది. మండల వ్యాప్తంగా ఓవైపు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసుకుంటూ పోతుండగా మరోవైపు నుంచి తీగలను ఏర్పాటు చేసుకుంటూ పోతున్నట్లు కనిపిస్తుంది. ఈ విషయంపై విద్యుత్ ఏ.ఇ రమేష్ బాబు మాట్లాడుతూ పనులు వేగవంతంగా చేయిస్తున్నామని అయితే కాంట్రా క్టర్ల ప్రకారం పనులు జరుగుతుండడంతో వారికి కేటాయించిన సమయం వరకు పనులు చేయాల్సి ఉంటుందని తెలిపారు .ప్రస్తుతం మండల వ్యాప్తంగా పనులను మాత్రం వేగవంతం చేస్తున్నారని తెలిపారు.

# కన్నుల పండగ శ్రీశ్రీశ్రీ మహంకాళి అంకాళమ్మ తల్లి 23వ వార్షికోత్సవం



మైదుకూరు, మేజర్ న్యూస్ కడప జిల్లా మైదుకూరు పట్టణం వనిపెంట రోడ్డు లో ఉన్న శ్రీశ్రీశ్రీ మహంకాళి అంకాళమ్మ తల్లి 23 వ వార్షికోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ దేవా లయ పునర్నిర్మాణ దాతలు కీర్తిశేషులు కశెట్టి నరసిం హులు కుమారుడు కశెట్టి కిరణ్ కుమార్, ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు హెూమము నిర్వహించారు. అనంతరం శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అంకాళమ్మ భక్తులకు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. దర్శనానికి ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామ పెద్దలు మరియు శ్రీ లక్ష్మీ మాధవరాయ స్వామి మాజీ చైర్మన్ ఆకుల కిట్టయ్య ఆధ్వర్యంలో భక్తులకు సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున అన్న దాన కార్యక్రమం జరిగినది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం వలన ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థి తల్లిదండ్రుల రక్తాన్ని ఫీజుల రూపంలో జలగల్ల పిలుస్తున్నారు





ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పట్టణంలో ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో విద్యార్థి నాయ కులు జహీర్ మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యను వ్యాపా రం చేసిన ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు.ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమ అడ్మిషన్ చేస్తున్న యాజ మాన్యాలకి అమ్ముడుపోయిన విద్యాశాఖ అధికారులన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో జీవో నెంబర్ 1,42 అమలుకు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కిన కార్పొరేట్ విద్యా సంస్థలు, పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాల అమ్మకానికి పెట్టిన ప్రైవేట్ కార్పొరేట్ యాజ మాన్యం, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తున్న కార్పొరేట్ యాజమాన్యం, విద్యా సంవత్సరం ప్రారం భం కాకమునపే అడ్మిషన్స్ ఫుల్ అయ్యాయని చెప్పడం విడురం అన్నారు. అడ్మిషన్ కోసం డొనేషన్లు 3500 నుంచి 6000 వరకు వసూలు చేస్తున్నా రన్నారు. బాత్రూంలను తలపించే తరగతి గదులు ఉన్న పర్మిషన్ల అర్హత లేని ఉపాధ్యా యులతో నాన్నమైన విద్య అందడం సాధ్యమా ఫీజు స్ట్రక్చర్‌ను నోటీ సు బోర్డు లో డిస్ప్లే చేయాలన్నారు. యూనిఫామ్స్, బుక్స్, ఇతర మెటీరియల్స్ విద్యా సంస్థలోనే అమ్మకానికి పెట్టిన పట్టీ పట్టనట్లు వ్యవహరి స్తున్న విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ నిబంధనలు పాటించని విద్యాసంస్థలు గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఫ్ నాయకుల ప్రేమ్, పీటర్,టోనీ, పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన వేరుశనగ కాయలు అందిస్తాం

### జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయుక్



పెద్దమండ్యం, మేజర్ న్యూస్ :పెద్దమండ్యం మండలంలోని వెలిగల్లు ఆర్బికె కేంద్రాన్ని గురువారం అన్నమయ్య జిల్లా వ్యవ సాయ అధికారి చంద్ర నాయక్ పరిశీలించారు.ఈ సందర్భంగా పంపిణీ రికార్డ్ ను తనిఖీ చేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఖరీఫ్లో రైతులకు రాయితీ వేరుశన కాయలు సరఫరా చేస్తుం దన్నారు. అయితే పట్టా దారు పాసుబుక్ కలిగిన రైతులు స్థానిక ఆర్బికె లో పేరు నమోదు చేసుకొని రాయితీ వేరుశెనగ కాయలు తీసుకోవచ్చు అని తెలిపారు.తీసుకొన్న కాయలు పంట సాగుచేసి ఈ క్రాప్ చేసుకోవాలని, ఈ క్రాప్ చేసుకొన్నవారికి మాత్రమే ప్రభుత్వ పథకాలు అందుతాయి అని అన్నారు.ఒకవేళ వేరుశెనగ కాయలు నాణ్యత లేకపోతే తీసుకొన్న ఆర్బికే కేంద్రంలో వాపుసు ఇచ్చి మరల నాణ్యమైన కాయలు తీసువచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమం లో వాల్మీకిపురం ఏడిఏ వాణిశ్రీ, వెలిగల్లు ఆర్ బి కె అసిస్టెంట్ సుధాకర్ రైతులు పాల్గొన్నారు.

# మిట్స్‌లో మై భారత్ పోర్టల్ అండ్ డిజిటల్ లిటరసీపై శిక్షణా కార్యక్రమం





కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లు సమీపంలో గల మదనపల్లె ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఎన్.ఎస్.ఎస్ (నేషనల్ సర్వీస్ స్కీమ్ యూనిట్) వారు మై భారత్ పోర్టల్ అండ్ డిజిటల్ లిటరసీపై శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ఏపీలోని వివిధ కళాశాలలకు చెందిన ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ కేంద్ర యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ అండ్ క్రీడలు సహాయ,సహకారాలతో ఈ కార్యక్రమాన్ని మా కళాశాలలో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హాండ్స్ ఆన్ ట్రైనింగును ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లకు రెండు రోజుల పాటు నిర్వహిస్తామని ఆయన అన్నారు.యువతకు మై భారత్ పోర్టల్ నందు ఎలా రిజిస్ట్రేషన్ చేసుకోవాలో ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్పుతారని ఆయన అన్నారు.మేరా యువ భారత్ (మై భారత్) పోర్టల్ 31.01.2024 నాటికి 1.45 కోట్లకుపైగా రిజిస్ట్రేషన్‌లతో చారిత్రక మైలురాయిని చేరుకుందని, యూజర్ ఫ్రెండ్లీ ఇంటర్‌ఫేస్ కారణంగా రిజిస్ట్రేషన్‌ను కొన్ని నిమిషాల్లోనే పూర్తి చేయడానికి అనుకూలంగా ఉందన్నారు.నిర్మాణాత్మక మరియు పరివర్త నాత్మక ప్రయత్నాలవైపు దేశ యువతను సమీకరించడంలో పోర్టల్ ఇప్పటికే ప్రభావం చూపుతోందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమాల్ బాషా,డాక్టర్ డి.ప్రదీప్ కుమార్,ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నతనం నుండి లైఫ్ స్కిల్స్ అలవర్చుకోవాలి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక బాల బాలికల గ్రంధాల యం ఆధ్వర్యంలో వసంత పేట మునిసిపల్ హైస్కూల్ నందు గురు వారం నిర్వహించారు. విద్యార్థులు బాల్యం నుండి చదువుతోపాటు తమకు అవసరమైన జీవన నైపుణ్యాలను నేర్చుకోవాలని కడప జిల్లా రచయితల సంఘం కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం తెలియజేశారు. గ్రంధాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరంలో 33 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొ ని పిల్లలకు సూచించారు. ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులు మార్కులు ర్యాంకులు అంటూ బయట ప్రపంచంలో ఏ విషయాలు తెలియకుండా జీవి స్తున్నారని చిన్నప్పటినుంచి తల్లిదండ్రుల పనులలో తోడ్పడడం, ఇతరుల తో కలిసిమెలిసి జీవించడం నేర్చుకోవాలని అన్నారు. అప్పుడే వారు జీవితంలో వారు రాణిస్తారని తెలిపారు.ఈ శిబిరంలో విశ్రాంత వైమాని ధళ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ.ఇ వెంకట కొండయ్య,హై స్కూల్ సిబ్బంది రెహమాన్ సారమ్మ, గ్రంధాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి




కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్న దారుస్ సలాం విద్యాసంస్థల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని గ్రేటర్ రాయ ల సీమ విద్యార్థి యువజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిఎం ఓబులేసు యాదవ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు బాబు డిమాండ్ చేశారు. డీఈఓ కార్యాలయంలో ఏడికి, దారుస్ సలాం విద్యాసంస్థపై చర్యలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ఏప్రిల్ నెలలో స్కూళ్ళను అటహాసంగా ప్రారంభిం చారని ఆరోపించారు ఇప్పటికే అడ్మిషన్ ప్రక్రియ చివరి దశలో ఉందని వారు తెలిపారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యాసంస్థలు నడపాల్సిన యాజమాన్యం వారి ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు తక్షణమే నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

# కనుమరుగైన చేతిపంపులు (బోరింగులు)

## కనిపించని చేదురు బావులు - చేతిపంపులను ఊడదీసి బోరు మోటార్లను బిగింపు
## బోర్లకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రజలు - పూర్వపు ఆచారాలే ఆరోగ్యానికి బలం

మైలవరం మేజర్‌న్యూస్:ప్రస్తుత కాలం మనషులు కాలానికి అనుగుణంగా జనం మారుతూ వచ్చారు. అదేవిధంగా గత తరానికి ముందు ఉన్నట్టు వంటి అన్ని తీపి గుర్తులు ఇప్పటికే కనుమరుగయ్యాయి. మిగిలిన కొద్దిపాటి తీపి గుర్తులు కూడా రాబోయే తరం వరకు కనుమరుగవడంలో ఆశ్చర్యం లేదు. మన తాతల, తండ్రుల కాలంలో గ్రామీణ, పల్లె ప్రాంతాలలో ఎక్కడ చూసినా చేతిపంపులు పుష్కలంగా ఉండేవి. అదేవిధంగా అక్కడక్కడ చేదురు బావులు కూడా కనిపించేవి. కానీ ప్రస్తుత తరానికి వచ్చేసరికి చేదురు బావులతోపాటు చేతిపంపులు (బోరింగులు) కూడా కనుమరుగయ్యాయి. గతంలో ఉన్న చేతులు బావులను ప్రజలు పూర్తిగా పూడ్చి వేశారు. అదే విధంగా చేతిపంపులు కూడా కనిపించకుండా పోయాయి. కొన్ని చోట్ల మాత్రం చేతిపంపులను ఊడదీసి బోరు మోటార్లను బిగించారు. మరికొన్ని ప్రాంతాలలో చేతిపంపులు పూర్తిగా వాడుకోక పూర్తిగా తుక్కుపట్టి శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో బయట నుంచి అప్పట్లో లాగా నీటిని మోసుకొని రావాల్సిన అవసరం లేకుండా పోయింది. ప్రస్తుతం ఎక్కడైనా ఏ ప్రాంతంలోనైనా చేదురుబావులు, చేతి పంపులు కనిపిస్తే ఫోటోలకు ఫోజులిస్తూ అలనాటి తీపి గుర్తులుగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టుకుంటున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఆనాటి చేదురు బావులు, చేతి పంపులతో తెచ్చుకున్న నీరు తాగిన వారంతా ఆరోగ్యంగానే ఉండేవారు. టెక్నాలజీ పెరిగిపోతుండడంతో దానికి తోడుగా ప్రజలు కూడా దినదినానికి అభివృద్ధి చెందుతూ మారుతూ వచ్చారు. ప్రస్తుత కాలంలో చాలా కొరకు ఇంటింటికి బోర్లను వేయించుకుంటున్నారు. దీంతో బయట నుంచి అప్పట్లో లాగా నీటినిమోసుకొని రావాల్సిన అవసరం లేకుండా పోయినది. ఏదిఏమైనప్పటికీ ఆనాటి చేదురుబావులు, చేతి పంపులతో తెచ్చుకున్న నీరు తాగిన వారంతా ఆరోగ్యంగానే ఉండేవారు. ప్రస్తుతం బోరు నీటితో ఫిల్టర్ చేసుకొని నీరు తాగటం అలవాటు చేసుకున్న వారంతా చాలామంది రోగాల బారిన పడుతూనే ఉన్నారు. అందరూ ఆ రోజులే బాగున్నాయి, ఆ కాలపు



తిండే బాగుండేది. ఆ కాళ్లకు నీరు బాగుండేదని మాటల్లో చెప్పుకోవడం తప్ప చేతల్లో ఆదరించేవారు కరువయ్యారని చెప్పుకోవాలి.

## రెండవ రోజు ఘనంగా వేద పారాయణం, యాగశాల ప్రవేశం



చక్రాయపేట మేజర్‌న్యూస్: శ్రీ గండి వీరాంజనేయ స్వామివారి దేవస్థానం, గండి క్షేత్రం నందు గురువారం శ్రీశ్రీశ్రీ హను మజ్జయంతి మహోత్సవాల సందర్భంగా రెండవరోజు వేద పారాయణం, యాగశాల ప్రవేశం ఘనంగా నిర్వహించారు. అంతే కాకుండా ద్వారా తోరణం, అగ్ని ప్రతిష్ఠ, హోమం, మూలమంత్ర హవనం, సోమకుంభ ఆవాహన, స్నపన తిరుమంజనం, లఘు పూర్ణాహుతి, గోష్ఠి, భక్తులకు తీర్థ ప్రసాద వినియో గం జరిగాయి. ఈ కార్యక్ర మాలన్నీ ఆలయం ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి పర్యవేక్షణలో జరిగాయి ఇందులో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి దంపతులు హోమంలో పాల్గొన్నారు. ఉత్సవా లకు సంబంధించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని వసతు లు కల్పించారు ఈ కార్యక్ర మంలో ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కావలి క్రిష్ణ తేజ, సభ్యుడు బిందు సాగర్, వేద పారాయణదార్ రామమోహన్ శర్మ, అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు వేరుశనగ విత్తన కాయలు పంపిణీ
### ఏవో రమణ కుమార్



తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్: తంబళ్లపల్లె మండలంలోని 21 పంచాయతీలలో ప్రతి రైతుకు ఖరీఫ్ వేరుశెనగ విత్తన కాయలు స్థానికంగా గల రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ కార్యక్రమం ముమ్మరం చేసినట్లు వ్యవసాయ అధికారి రమణ కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని ఎద్దులవారిపల్లి రైతు భరోసా కేంద్రంలో ఆయన రైతులకు వేరుశనగ సబ్సిడీ విత్తన కాయలు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రిజిస్టర్ చేసుకున్న రైతులకు విత్తన కాయలు పంపిణీ జరుగుతోందని రైతులు తమ పాసుబుక్కుల ద్వారా పర్మిట్లు పొంది విత్తన కాయలు పొందాలన్నారు. విత్తన కాయలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏడాది ఖరీఫ్ సీజన్లో ముందస్తు వర్షాలు కురుస్తున్నందున రైతులు పొలాలు దుక్కి పనులు ముమ్మరం చేయాలన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఏఈఓ సురేష్, ఎద్దులవారిపల్లి పంచాయతీలోని రైతులు పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణగా వన్ స్టాప్ సెంటర్



రాయచోటి, మేజర్ న్యూస్: మహిళలకు రక్షణంగా,ఆపన్న హస్తం గా వన్ స్టాప్ సెంటర్ నిలుస్తుందని సఖీ రాష్ట్ర కార్యాలయ సిబ్బంది విజయ శ్రీ అన్నారు. గురువారం ఎస్ యన్ కాలనిలోని వన్ స్టాప్ సెంటర్ ( సఖి ) ను పిడి శశికళ తో కలిసి సందర్శించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళలలు, భర్త వేధింపులు, కుటుంబ కలహాలు ఉన్న మహిళలలు వన్ స్టాప్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వన్ స్టాప్ సెంటర్ కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. వన్ స్టాప్ సెంటర్ సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు. వన్ స్టాప్ సెంటర్ నిర్వహణ రాష్ట్రంలోనే మంచిగా నిర్వహిస్తున్నందుకు సిబ్బందికి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వివేక్, సూపర్డెంట్ లక్ష్మీదేవి, వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ ప్రభావతి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సిఐటియు ఆవిర్భావ వేడుకలు
### సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి



బద్వేలు మేజర్ న్యూస్: అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం తేవాలి సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు బద్వేలు సిఐటియు 54వ ఆవిర్భవదినోత్సవం సందర్భంగా గురువారం బద్వేలు పట్టణంలో సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు జెండా ఆవిష్కరణ జరిగింది. ఈసందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు మాట్లాడుతూ 1970 మే30న కలకత్తా నగరంలో సిఐటియు ఆవిరిపించిందని 54 సంవత్సరాల కాలంలో ఉద్యోగులు కార్మికులు కర్షకుల కోసం అనేక పోరాటాలు నిర్వహించిందని వారు తెలిపారు ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 23 సమ్మెలో జరిగితే అందరిని కలుపుకొని సిఐటియు పెద్దన్న పాత్ర పోషించిందని వారు అన్నారు కేంద్రంలోని బిజెపి అధికారంలోకి వచ్చిన పదేళ్ల కాలంలో కార్మికుల పైన అనేక నిర్బంధాలు విధించిందని విమర్శించారు ప్రభుత్వ రంగ సంస్థలను ఏకరంగా అమ్మాలని ఆలోచన చేస్తూ ఉందని వీటిని ఏ విధంగా కాపాడాలి పనిచేసే కార్మికులను వారి కుటుంబాలను ఎలా కాపాడాలి అనే నినాదంతో పోరాటం నిర్వహిస్తుందని తెలిపారు పోస్టల్ బ్యాంకింగ్ ఎల్ఐసి విశాఖ ఉక్కు పరిరక్షణకు రాజీలేని పోరాటం చేస్తుందని చెప్పారు జిల్లాలో అంగనవాడి పోరాటాలకు సిఐటియు అండగా నిలిచిందని జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం కోసం సిఐటియు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న సంఘటిత రంగం కార్మికుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ ఉందని చెప్పారు కార్మికుల వేతనాలు పెంపు ఈఎస్ఐ పిఎఫ్ మహిళలకు ప్రత్యేక క్యాజువల్ లీవులు కోసం పోరాటాలు నిర్వహించి సాధించామని కాబట్టి ఇప్పటినుండి ఇప్పటివరకు సిఐటియు రాజీలేని పోరాటాలు నిర్వహించిన ఘనత ఒక్క సిఐటియు కు మాత్రమే ఉందన్నారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కోకన్వీనర్ పి.సి.కొండయ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని పట్టణ కార్యదర్శి గంగనపల్లి నాగార్జున ఉపాధ్యక్షులు యు.ఆంజనేయులు రమణారెడ్డి కార్మిక నాయకులు ప్రవీణ్ మల్లికార్జున హమాలీ వర్కర్స్ చంద్ర ఫాతిమా, మాధవి సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భారతీ సిమెంటు ఫ్యాక్టరీలో ఉద్యోగుల ఆందోళన!

: కమలాపురం, మేజర్‌న్యూస్: కమలాపురం మండలం నల్లలింగాయపల్లె గ్రామంలో ఉన్న భారతీ సిమెంటు పరిశ్రమలో కొందరు పర్మినెంటు ఉద్యోగులు గురువారం రోజున ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ భూములు కోల్పోయిన వారికి భారతీ సిమెంటు యాజమాన్యం 4% ఇంక్రిమెంటు ఇస్తూ బయటి వారికి 6% ఇంక్రిమెంట్లు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేసినారు. స్థానికుడైన మాజీ సర్పంచ్ కొడకు కొండా రెడ్డి మాట్లాడుతూ స్థానికులకు విద్య, పరిశ్రమలో చిన్న చిన్న క్రాంటాక్టు పనులు, సి.ఎస్.ఆర్ ఫండ్స్, ఇండ్లు లేని వారికి ఇండ్లు , సర్వారాయసాగర్ నుండి త్రాగు నీటి సౌకర్యం కల్పించాలని అలాగే సిమెంటు పరిశ్రమకు వచ్చే లారీల వలన దుమ్ము ధూళితో ఇబ్బంది పడుతున్న ప్రజల సమస్యను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్మినెంటు ఉద్యోగులు ఆందోళన చేయడం జరిగినది.



# కులవృత్తులకు చేయూత ఏది.?

## దయనీయంగా విశ్వబ్రాహ్మణుల జీవనం

## ప్రభుత్వ ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు





జమ్మలమడుగు మేజర్ న్యూస్ పూర్వకాలము నుంచి ఇప్పటివరకు కులవృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న వారిలో విశ్వ బ్రాహ్మణులు ఒకరు. వీరు పూర్వం సమాజంలో ప్రత్యేకమైన గౌరవ మర్యాదలు పొందేవారు. వీరు తమ కులవృత్తులతో ఇండ్లకు సంబంధించిన వస్తువులతో పాటు రైతులకు కావలసిన వ్యవసాయ పనిముట్లను తయారు చేసి అందిస్తూ ఉండేవారు. ఈ క్రమంలో అప్పటి పరిస్థితుల్లో ప్రతిరోజు పనులు దొరకడం మూలంగా దర్జాగా బతుకు సాగిస్తూ ఉండేవారు. గతంలో చేతిలో ఎన్నో రకాలైన కర్రకు సంబంధించిన పనులన్నీ చేతి ద్వారానే చేసేవారు. కానీ రాను రాను పరిజ్ఞానం పెరగడంతో చేతివృత్తుల మూలనపడి కంప్యూటర్తో నడిచే యంత్రాలు రావడంతో వాటితోనే కస్టమర్లకు కావాల్సిన వివిధ రకాలైన దేవతా బొమ్మలు కావచ్చు... అలాగే మంచి డిజైన్ కావచ్చు... ఇలాంటి వాటిని మిషన్ పై డిజైన్ చేయించుకొని ఇంటి నిర్మాణంలో ఉపయోగించుకుంటున్నారు.

వడ్రంగులు వివిధ రకాల కలపతో కూడిన వివిధ రకాలుగా తమ తమ నైపుణ్యాలను రంగరించి వివిధ వస్తువులను తయారు చేస్తారు. వీటిలో గృహాలకు సంబంధించిన...తలుపులు.. కిటికీలు.. వీధి గుమ్మాలు.. ఇండ్లపై కప్పులు.. డైనింగ్ టేబుల్లు.. హాయిగా కూర్చోవడానికి సోఫా సెట్లు... మంచాలతో పాటు రైతులకు సంబంధించిన.... నాగళ్ళు.. ఎడ్ల బండ్లు.. వంటివి తయారు చేసి తద్వారా ఉపాధి పొందడం వీరి ప్రత్యేకత. మారిన నాగరికతతో విశ్వబ్రాహ్మణుల మనుగడకు ముప్పు... నేడు ఉరకలు వేస్తున్న హైటెక్ నాగరికతతో కర్రకు బదులుగా... ఫైబం ఇనుమును వాడుతూ విప్లవా త్మకమైన నాగరికతతో వివిధ రకాల యంత్రాలు... అందుబాటులోకి రావడంతో నేడు మార్కెట్లోకి అప్పటికప్పుడు కొనుగోలు చేసుకొనే విధంగా ఫైబర్తో వివిధ డిజైన్లతో కూడిన తలుపులు, కిటికీలు డైనింగ్....టేబుల్,..కుర్చీలు, అందుబాటులోకి రావడంతో ప్రజలు వాటి వైపు మొగ్గు చూపుతున్నారు.

ట్రాక్టర్లు రావడంతో భూమి దున్నాలన్నా... తవ్వాలన్నా... అలాగే భూమిని... సమాంతరంగా చేయాలన్న ట్రాక్టర్లు అన్నీ చేయడంతో రాను రాను వడ్రంగి వృత్తి కనుమరుగవుతుందని వడ్రంగి కులస్తులు అంటున్నారు.

కులవృత్తులను నమ్ముకున్న వడ్రంగులకు ఉపాధి కరువైంది. రైతులకు దేశానికి వెన్నెముక అంటారు రైతులు నివసించేది పల్లెల్లో ఎక్కువ శాతం. పట్టణాలలో తక్కువ శాతం నివసిస్తారు. రైతు అంటే... వ్యవసాయదారుడు దేశానికి ఆహారం పెట్టగలిగినవాడు రైతు. దేశ జనాభాలో అధిక శాతం వ్యవసాయదారులే. వీరు ప్రకృతి కరుణ కటాక్షం మీద ఆధారపడి జీవిస్తున్నారు. కులవృత్తి ఉన్నవారు... నిజానికి రైతులు మరియు కులవృత్తి పని వారు ఒకరి మీద ఒకరు ఆధారపడి ఉన్నారు. ఆ ఇద్దరి బంధువ్యం ఎంతగా పెనవేసుకొని పోయిందంటే ఒకరు లేనిదే... మరొకరు లేరనే విధంగా ఉండేది. ఇదంతా గతం భూమిని నమ్ముకుని ప్రకృతి మీద ఆధారపడి వర్షాలు లేక వారి జీవన విధానం విచ్చిన్నమైనది. రైతులను అంట పెట్టుకుని ఉన్న కులవృత్తి పని వారి జీవన విధానం కూడా విచిన్నమైనది. (విశ్వ బ్రాహ్మణులు ) కేవలం రైతులకు కావాల్సిన పరికరాలను పనిముట్లను తయారు చేసి ఇవ్వడమే కాకుండా వివిధ రకాల నూతన పరికరాలతో రైతులకు సౌలభ్యంవంతమైన పనులకు సహకరించేవారు.

మైలవరం మండలం పరిధిలో దాదాపుగా 100 కుటుంబాలు వద్దిరాల, ధన్న వాడ, ఉప్పలపాడు, తలమంచి పట్నం, చిన్న కొమెర్ల, కంబాల దిన్నే, రామచంద్రాయపల్లె, బొగ్గులపల్లె, తొర్రివేముల, మైలవరం,వేపరాల,దొమ్మర నంద్యాల, తదితర గ్రామాలలో వడ్రంగి వృత్తిని నమ్ముకుని జీవిస్తున్నారు.

గతంలో వడ్రంగులు లేనిది రైతులు వ్యవసాయ పనులను మొదలు పెట్టేవారు కాదు. నేడు రెడీమేడ్ ఇనుముతో తయారు అయిన ఇనుప గొర్రు... నాగలి.. ఎడ్ల బండి ఇలా అన్ని రకరకాల పరికరాలు వడ్రంగుల అవ సరం లేకుండానే రైతులకు అందుతున్నాయి. నాటి వడ్రంగుల వద్ద ఉన్న రైతుల సందడి నేడు కనిపించడం లేదు. ఈ క్రమంలో కుటుంబాలను సాదుకోలేక దీనస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. విశ్వబ్రాహ్మణులకు ఎలాంటి సహాయ సహకారాలను అందించలేదని ఇప్పటికైనా విశ్వబ్రాహ్మణులను గుర్తించి మొదటి నుండి కులవృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## స్తంభాలు సరే విద్యుత్ వెలుగులు ఎక్కడ?



పెనగలూరు, మేజర్ న్యూస్ పెనగలూరు మండలంలోని కొన్ని ప్రాంతాలలో విద్యుత్ దీపాలు అలంకారప్రాయంగా మారాయి. విద్యుత్ స్తంభాలు ఉన్నాయి కానీ విద్యుత్ వెలుగులు ఎక్కడ అని పలువురు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండల పరిధిలోని ఓబిలి గ్రామ పంచాయతీలో వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతు న్నారు. రాత్రి సమయంలో ఇంటి బయటకు రావాలంటే కష్టంగా ఉంటుం దని ప్రజలు వాపోతున్నారు. రాత్రివేళ ఇంటి నుండి వీధిలోకి రావాలన్నా తీవ్ర భయాందోళన చెందుతున్నట్లు చెప్పు కొచ్చారు. పగలు ఎండ వేడి అధికంగా ఉండడంతో రాత్రివేళ గ్రామంలో విషపురుగులు అధికంగా వస్తున్నట్లు చెబుతున్నారు. పొద్దుగూకితే ఇళ్లల్లో నుంచి బయటకు రాలేక పోతున్నట్ల ఎవరికి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అన్ని ఆందో ళన చెందుతున్నారు. ఇప్పటికన్నా అధికారులు చొరవ చూపి వీధి దీపాలు వెలిగే విధంగా చూడాలని గ్రామ ప్రజలు కోరడమైనది. విద్యుత్ దీపాలను అలంకార ప్రాయంగా కాకుండా పనిచేసే విధంగా అధికారులు చేయాలని పలువురు కోరుచున్నారు.

## ఎన్నికల ఫలితాల రోజున షాపులను స్వచ్ఛందంగా మూసివేయాలి

సీఐ చిరంజీవి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలోని పోరుమామిళ్ల,కాశినాయన, కలసపాడు మండలాలలోని అన్ని రకాల షాపుల యజమానుదారులు జూన్ 4వ తేదీ ఎన్నికల ఫలితాలు వెలువడే రోజు తమ షాపులను స్వచ్ఛందంగా మూసి పోలీస్ శాఖ వారికి సహకరించాలని పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ షాపులు , హాస్పిటల్స్ మరియు పాల పదార్థాల వంటి అత్యవసర షాపులు ఓపెన్ చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఎక్కడ కూడా గుంపులు గుంపులుగా ఉండరా దన్నారు. 144 సెక్షన్ అమలులో ఉంటుందని ,అలాగే కర్ఫ్యూ విధించడం జరుగుతుందన్నారు. ఆరవ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుం దన్నారు. బాణసంచా కాల్చడం, రంగులు చల్లుకోవడం చేయరాదన్నారు. ఎవరైనా అల్లర్లు,గొడవలు చేస్తే వారిపై నాన్ బెయిలబుల్ కేసులు విధించి రౌడీషీటర్ ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇళ్ల వద్దనే ఉండి ఫోన్ల ద్వారా విజయోత్సవాలను పరస్పరం చర్చించుకోవాలే తప్ప ఎటువంటి ర్యాలీలను నిర్వహించరాదన్నారు. ఇప్పటికే దాదాపుగా అన్ని రాజకీయపార్టీల నాయకులకు మరియు రౌడీ షీటర్లకు ఎలాంటి గొడవలు జరగకుండా ముందస్తుగా నోటీసులు ఇచ్చామన్నారు. పోలీసు బలగాలను రప్పించడం జరుగుతుందని , ప్రజలు ప్రతి ఒక్కరు గమనించి జూన్ 4వ తేదీన పోలీసు శాఖ వారికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆక్టోపస్ సీఐ గోపీచంద్ పోరుమామిళ్ల ఎస్సై మల్లికార్జున్ రెడ్డి లు పాల్గొన్నారు.

## నేడు బుద్ధునికొండలో ధమ్మ పరివర్తన మహోత్సవం

మదనపల్లె,మేజర్ న్యూస్ : ప్రపంచానికి శాంతి కపోతాన్ని అందించిన తథాగతుడు గౌతమ బుద్ధుని 2568వ జయంతి ఉత్సవాలను మదనపల్లె రూరల్ మండలం,అంకిశెట్టిపల్లి వద్ద నున్న బుద్ధునికొండపై వైభవోపేతంగా నిర్వహిస్తున్నామని మదనపల్లె బుద్ధ విహార ఫౌండర్ పి.టి.యం. శివప్రసాద్, సభ్యులు ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప,చాట్ల బయన్న, నీరుగట్టి రమణ నేడొక ప్రకటనలో తెలియజేశారు. శుక్రవారం మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 7గంటల వరకూ జరిగే ఈ ఉత్సవాలకు బెంగళూరులోని "మహాబోధి సొసైటీ"కి చెందిన బౌద్ధ భిక్షువులు హాజరై బుద్ధ పూజ,ధమ్మ ప్రవచనం చేస్తారని వీరు చెప్పారు. బుద్ధునికొండ ఉత్సవాలు పేరుతో జరిగే ఈ "ధమ్మ పరివర్తన" మహోత్సవాలకు ఆంధ్రప్రదేశ్,కర్ణాటక రాష్ట్రాల నుండి పలువురు బుద్ధిస్ట్ అంబేద్కరిస్టు ప్రముఖులు హాజరవుతున్నారని తెలిపారు. ధమ్మ పరివర్తన, శీలవంతమైన సమాజం లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ మహోత్స వాలకు బౌద్ధాభిమానులు,అంబేద్కర్ అనుయాయులు, సమాజహితైభిలాషులు స్వచ్ఛందంగా హాజరై జయప్రదం చేయాలని వీరు ఆహ్వానించారు. బుద్ధుని కొండకు విచ్చేయండి. సముద్ర మట్టానికి మూడువేల అడుగుల ఎత్తులో, అతి రమణీయమైన ప్రకృతి సౌందర్యాల, సోయగాల నడుమ, దేదీప్యమానంగా ప్రకాశిస్తున్న తథాగతుని సుందర రూపాన్ని తిలకించండి. కార్యక్రమంలో సొన్ని కంటి రెడ్డప్ప,ముత్యాల మోహన్, సూర్య రాయల్, తలారి కృష్ణ,బురుజు చంద్ర,చాట్ల కళ్యాణ్, బైనేని సురేష్, నీరుగట్టి రాజేష్, సొన్నికంటి నితిన్, బురుజు జనార్ధన్, చెంబుకూరు గణేష్, వై.గంగాధర్ పాల్గొన్నారు.

## 1000 క్వింటాళ్ల వేరుశనగ విత్తనపు కాయలు పంపిణీ పూర్తి



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి మండ లంలో 18 రైతు భరోసా ద్వారా సుమారు వెయ్యి క్వింటాళ్ల విత్తనపు కాయలు పంపిణి పూర్తి చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి నాగప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ రెండవ రోజు అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద రైతులకి విత్తనపు కాయలు పంపిణి చేస్తామన్నారు.రైతులకి భుసారాన్ని పెంచే వంద క్వింటాళ్ల జనుము విత్తనాలు పంపిణికి అందుబాటులో ఉన్నాయని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. వేరుశనగలో రక్షణ పంటగా జొన్న,మొక్కజొన్న కంచె పంటగా ఐదు సాళ్ళు వేసుకోవాలని సూచించారు. చీడ పిడలని అధిగమించడానికి ఆముదం విత్తనాలు పంటలో వేసు కోవాలని తద్వారా పురుగుల నుండి రక్షణ ఉంటుం దన్నారు.వేరు పురుగు సమస్య వున్న చోట విత్తనానికి క్లోరి ఫెర్రోపాస్ ఒక కేజీకి మూడు మిల్లి గ్రాములు కలిపి విత్తుకోవాలన్నారు. కుళ్లు తెగుళ్లకిగాను మ్యాంకో జెబ్ కేజీకి మూడు గ్రాములు,వైరస్ తెగుళ్ళ నివారణకుగాను ఇమిడ్క్లోప్రిడ్ కేజీకి ఐదు మిల్లి గ్రాములు చొప్పున కలిపి వేసుకోవాలన్నారు.

## జూన్ 4న వ్యాపార సంస్థలు మూసివేయాలి



వేముల. మేజర్ న్యూస్: సాధారణ అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల ఫలితాల కౌంటింగ్ సందర్భంగా వేముల మండలం వేముల గ్రామం నందు జూన్ 4వ తేదీ 144 సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలు చేయడం జరుగుతుందని వేముల ఎస్సై ధనుంజయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున గ్రామంలో కర్ఫ్యూ వాతావరణం ఉంటుందని గ్రామంలో కాని మండలంలో కాని అన్ని హోటల్లు దుకాణాలు మూసివేయాలని తెలి పారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు వీధుల్లో తిరగరాదని వైద్య అవసరాల నిమిత్తం తప్ప వేముల గ్రామంలోకి బయట వ్యక్తులు ఇతరులకు అనుమతి లేదని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని తెలిపారు.

# కేంద్రంలో "ఇండియా" కూటమిదే అధికారం ..!

## కాంగ్రెస్ సీనియర్ నేత సయ్యద్ సలావుద్దీన్



కడప సిటి మేజర్‌న్యూస్: నేటితో చివరి విడత ఎన్నికల ప్రచారం సమాప్తం అవుతున్నందున దేశవ్యాప్తంగా ఎన్నికల ప్రచార ఘట్టం ముగియనున్నదని ఇప్పటికే ఆరు విడతల్లో దేశవ్యాప్తంగా ఎన్నికలు జరగగా జూన్ ఒకటో తేదీన (శనివారం) ఏడో విడత ఎన్నికలు 57 పార్లమెంట్ నియోజక వర్గాల్లో జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ప్రముఖ సంఘసేవకులు సయ్యద్ సలావుద్దీన్ అన్నారు గురువారం ఆయన కడపలో మీడియాతో మాట్లాడుతూ జూన్ 4వ తేదీన వెలువడే ప్రజా తీర్పు కోరకు యావత్ దేశ ప్రజలు ఆత్రుతతో ఎదురుచూస్తున్నారని చెప్పారు. పార్లమెంట్‌లో మొత్తం 543 లోక్ సభ స్థానాలు గాను 272 స్థానాలు కైవసం చేసుకున్న కూటమే కేంద్రంలో అధికారం చేపడుతుందని ఆ దిశగా మ్యాజిక్ ఫిగర్ కు చేరువగా ఇండియా కూటమి కు ఫలితాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఉన్న 130 స్థానాలకు కాను ఇండియా కూటమి ఆంధ్రప్రదేశ్ లోని 25 స్థానాలు మినహాయిస్తే మిగిలిన 105 స్థానాల్లో దాదాపు 90 స్థానాలు కైవసం చేసుకునే అవకాశం స్పష్టంగా ఉన్నట్లు పలువురు విశ్లేషకులు భావిస్తున్నారని చెప్పారు ఆంధ్ర రాష్ట్రంలోని వైయస్సార్సీపి కూడ మద్దతు ఇస్తే 100 స్థానాలకు పైగా దక్షిణాది రాష్ట్రాల్లోనే సీట్లు కైవసం చేసుకొని ఇండియా కూటమే అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు ఉత్తరాది రాష్ట్రాల్లో మిగిలి ఉన్న 413 స్థానాల్లో గతంతో పోల్చుకుంటే ఇండియా కూటమి మెరుగైన స్థితిలో ఉండటమే కాక అనేక రాష్ట్రాల్లో ఇండియా కూటమి లోని భాగస్వామ్య పక్షాలు బలం పుంజుకున్నాయి, జాతీయ స్థాయిలో విపక్ష పార్టీలు అధికార పక్షానికి వ్యతిరేకంగా ఏకమవడంతోపాటు గత పది సంవత్సరాలుగా అధికారపక్షంగా ఉన్న బిజెపికు ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు, స్వయం ప్రతిపత్తి గల ప్రభుత్వ సంస్థలకు ఇష్టానుసారం ఆదేశాలు ఇచ్చి విపక్షాల నేతల్ని టార్గెట్ కు గురి చేస్తూ తన పబ్బం గడుపు కుంటున్నారని తీవ్రంగా ధ్వజమెత్తారు అనేక ఆరోపణలుతో పాటు, రాష్ట్రాలలో విపక్ష పార్టీలు అధికారంలో ఉంటే వాటిని చీల్చి అధికారాన్ని కైవసం చేసుకోవటం అందుకోసం సామ, దాన, భేద, దండోపాయాలు ప్రయోగించటం లాంటి అనేక వివాదాలు ఉండటంతో ఈసారి ఎన్డీఏ కూటమి కేంద్రంలో అధికారం చేజిక్కించుకునే అవకాశం అంతగా లేద ని వార్తలు విను వస్తున్నాయన్నారు. ఆంధ్ర రాష్ట్రంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కేంద్రంలో కీలక పాత్ర పోషించే అవకా శాలు కూడా ఉన్నాయని చెప్పారు. దీనికి ప్రధాన కారణం ప్రస్తుత ఎన్నికల్లో ఏ కూటమి అధికారంలోకి వచ్చిన ఒక రాజకీయ పార్టీ సొంత బలంతో ప్రభుత్వం ఏర్పాటు చేసే పరిస్థితి ప్రస్తుతం లేదని సంకీర్ణ ప్రభుత్వమే ఏర్పాటు అయ్యే పరిస్థితులు దాదాపు ఉన్నందున, రాజ్యసభలో ఆంధ్ర రాష్ట్రానికి చెందిన మొత్తం 11 మంది రాజ్యసభ సభ్యులు వైఎస్ఆర్సిపి కు చెందిన వారే ఉండటం తో కేంద్రంలో ఏ ప్రభుత్వం ఏర్పడిన పార్లమెంటు ఇరుసభల్లో వైయస్సార్సీపి కీలక పాత్ర పోషించే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అంటున్నారని ఆయన అన్నారు. జూన్ 4వ తేదీ వరకు వేచి చూద్దామని ఎవరి అంచనాలు ఎలా ఉన్నాయో తెలుస్తుందని అన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### రౌడీషీటర్లు తమ ప్రవర్తనను మార్చుకోవాలి
### నిభందనలు అతిక్రమిస్తే తాటా తీస్తాం
### పులివెందుల డిఎస్పీ వినోద్ కుమార్



వేంపల్లె, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నైపధ్యంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని పులివెందుల డిఎస్పీ వినోద్ కుమార్ హెచ్చరించారు. గురువారం స్థానిక పోలీసు స్టేషన్ నందు రౌడీషీటర్లకు ఆయన కౌన్సిలింగ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రౌడీ షీటర్లు తమ ప్రవర్తనను మార్చుకుని సమాజంలో విలువలు పెంపోదించుకోవాలన్నారు. నిభందనలు అతిక్రమిస్తే తాటా తీస్తామని హెచ్చరించారు. నేరస్తులు, రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు ఉంచామని, అలాగే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ర్యాలీలు, రాస్తారోకోలు, విజయోత్సవాలు, బాణసంచా కాల్చడం, సంబరాలు చేసుకోవడం నిషేధించడమైందన్నారు. ముఖ్యంగా బెట్టింగులకు పాల్పడకుండా దూరంగా ఉండాలని సూచించారు. అలాగే ఓట్ల లెక్కింపు రోజు ప్రజలు ఎవరు రోడ్లమీద గుంపులుగా ఉండరాదని, అల్లర్లకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ చాంద్ బాషా, ఎస్సై ప్రవీణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లలో సిఐటియు ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం ముందు ఉన్న జెండాను, 54వ సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు యన్. భైరవప్రసాదు ఆవిష్కరించారు. సందర్భంగా భైరవప్రసాదు మాట్లాడుతూ 1970 సంవత్సరంలో బెంగాల్‌లోని కలకత్తా నగరంలో మే 30న సిఐటియు ఆవిర్భవించిందని తెలిపారు. త్యాగం, పోరాటం నినాదంతో 54 సంవత్సరాలుగా కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు సిఐటియు నిర్వహిస్తూ ఉందని చెప్పారు. ఉద్యోగులు, స్కీం వర్కర్లు, ఆప్కాస్, కాంట్రాక్ట్, రెగ్యులర్ ఉద్యోగుల సమస్యలపై సిఐటియు పనిచేస్తుందని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో కరువు, ఆపద వచ్చినప్పుడు సిఐటియు స్పందిస్తుందని పేర్కొన్నారు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలు ఉద్యోగులకు వ్యతిరేకంగా నిర్ణయాలు చేసినప్పుడు వాటిపై పెద్ద ఎత్తున సమ్మె నిర్వహించిందని తెలిపారు. ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, ప్రభుత్వ సంస్థలను కాపాడాలని సిఐటియు పోరాటం నిర్వహిస్తుందన్నారు.. ఎన్నికల కౌంటింగ్ అనంతరం వచ్చే ప్రభుత్వాలు కార్మికుల సమస్యల పరిష్కార దిశగా ఆలోచించే విధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు షరీఫ్, రవి, ఆటోనాయకులు ముత్యాల కిషోర్, విష్ణు, ఈశ్వరయ్య బీబీ, వరలక్ష్మమ్మ,, ఖాజావలి, జేమ్స్, ఓబులయ్య, వెంకటసుబ్బమ్మ లక్ష్మమ్మ, రంతున్నీ, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## కౌమరదశపై అవగాహన కలిగిండాలి



వేంపల్లె, మేజర్‌న్యూస్: రుతుక్రమం అనేది మహిళ శరీరంలో జరిగే సహజ ప్రక్రియ అని, కౌమరదశ పట్ల బాలికలు అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ బి.నాగరత్న సూచించారు. గురువారం మండలంలోని నందిపల్లి గ్రామంలో మహిళలు, బాలికలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుతుక్రమం పట్ల ఉన్న మూఢనమ్మకాలను, అపోహలను వీడనాడాలన్నారు. అవగాహన లేకపోవడంతో చాలా మంది నిరుపేద పిల్లలు చదువుకు దూరం అవుతున్నట్లు వెల్లడించారు. ఋతుస్రావం సమయంలో మహిళలు పరిశుభ్రతను పాటించాలని, వాటి జాగ్రత్తలపై వివరించారు. అలాగే ఆడపిల్లల ప్రాముఖ్యత, లింగహింస, లింగనిష్పత్తి పై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో బాలికలు, మహిళలతో కలిసి అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నాగ స్వర్ణ, ఆశ, అంగన్వాడి సహయకురాలు పాల్గొన్నారు.

# అల్లర్లు సృష్టించితే కఠిన చర్యలు

### ఎస్.ఐ. నాగ మురళి



కలసపాడు మేజర్‌న్యూస్ : జూన్ 4వ తేదీన జరిగే ఎన్నికల కౌంటింగ్ ను దృష్టిలో ఉంచుకొని కడప జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు కలసపాడు ఎస్సై, పోరుమామిళ్ల ఎస్సై మరియు సర్కిల్ సిబ్బంది గురువారం ఉదయం కలసపాడు మండలంలోని రామాపురం, ఎగువ తంబళ్లపల్లె గ్రామలలో నాకాబంది, కవాతు మరియు గ్రామసభ నిర్వహించి కౌంటింగ్ రోజు గానీ, కౌంటింగ్ తదుపరి రోజుల్లో గాని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వరాదని, అనుమతి లేకుండా అక్రమ మద్యం, మందు గుండు సామాగ్రి, ఫైర్ క్రాకర్స్ లాంటి వాటిని వారి వద్ద ఉంచుకోవడం గాని లేదా వాటిని విక్రయించడం గానీ చేసిన యెడల వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని, అంతేకాకుండా సమస్యల జోలికి వెళ్లిన లేదా సమస్యలు సృష్టించిన వారిపై నాన్- బెయిలబుల్ కేసులు నమోదు చేసి రౌడీషీట్లు ఓపెన్ చేయబడును అని వారికి తెలియజేయడమైనది. కనుక ప్రజలందరూ సమన్వయం పాటించి పోలీసువారికి సహకరించాలని ఎస్ఐ నాగమురళి. తెలియజేశారు.



# అండర్ 19 జిల్లా క్రికెట్‌కు పోరుమామిళ్ల వరుణ్ ఎంపిక



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : అండర్ 19 జిల్లా క్రికెట్‌కు పోరుమా మిళ్లకు చెందిన పనికెల వరుణ్ అనంతపురంలో జరిగే నాలుగు జిల్లాలతో (కర్నూలు, కడప, అనంతపురం, నెల్లూరు) జరిగే అండర్ 19 మ్యాచ్ లకు ఎంపిక కావడం జరిగినది. వరుణ్ స్వస్థలం కడప జిల్లా పోరుమామిళ్లలోని గిరినగర్‌కు చెందిన వాడు, వరుణ్ చిన్నతనం నుండే క్రికెట్ పట్ల ఆసక్తి చూపుతూ, సాధన చేస్తూ అండర్ -12 జిల్లా తరపున, అండర్ -16 సౌత్ జోన్ తరపున ఆడటం జరిగింది. తిరుపతి లోని తుమ్మలగుంట మైదానం కు చెందిన వరుణ్ ప్రస్తుతం అనంతపురం ఆర్‌డిటి మైదానంలో జరిగే అండర్ -19 క్రికెట్ పోటీలలో మంచి గా రాణించాలని, అలాగే అండర్ -19 ఇండియా తరపున వరుణ్ క్రికెట్ ఆడాలని తల్లిదండ్రులు పనికెల నరసింహులు , ఉమా లు మరియు ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. వరుణ్ మరింత ఉన్నత మంచి స్థాయికి ఎదగాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## 550 క్వింటాళ్ల విత్తనాలు మంజూరు



తొండూరు. మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలంలోని రైతులకు ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వేరుసెనగ విత్తనాల కొనుగోలుకు రైతుభరోసా కేంద్రాల్లో నమోదు ప్రక్రియను ప్రారంభించినట్లు మండల వ్యవసాయాధికారి మధుసూదన్ రెడ్డి తెలిపారు. తొండూరు మండల వ్యాప్తంగా 608 హెక్టార్ల సాధారణ విస్తీర్ణానికి గాను 550 క్వింటాళ్ల విత్తనాలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. వేరు సెనగ విత్తనాలు కావాల్సిన రైతులు ఆధార్, ఫోన్ తీసుకొని వెళ్లాలని సూచించారు. ఈ నెల 30వ తేదీ వరకు పేర్లు నమోదు చేసుకుంటామని అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

### వంట ఏజెన్సీ నిర్వాహకులకు ఒక్కరోజు శిక్షణ





సిద్దవటం, మేజర్‌న్యూస్ : విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని వంట ఏజెన్సీ నిర్వాహకులకు ఎంఈఓ-2 అరుణ, డీఆర్పీ ప్రసాద్ రెడ్డిలు సూచించారు. సిద్దవటం మండలంలోని భాకరాపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం వంట ఏజెన్సీ నిర్వాహకులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికం విద్యకు అడ్డుకారాదని తలచిన రాష్ట్ర ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. అన్ని దానాల్లో కన్నా అన్నదానం గొప్పదన్నారు. విద్యార్థులకు మంచి పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలన్న ఉద్దేశ్యంతో విద్యార్థులకు ప్రభుత్వం మెనూను నిర్దేశించిందన్నారు. మెనూ ప్రకారం వంట ఏజెన్సీ నిర్వాహకులు భోజనం అందించాలన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో తిరుపతి తాజ్ హోటల్ తరహాలో భోజనం అందించేందుకు డెమో ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. విద్యార్థులకు సైన్స్ పరంగా విటమిన్స్, ప్రోటీన్స్, పోషక విలువలు ఎందులో ఉన్నాయో వివరించారు. ఎక్కువ సేపు బియ్యం నాన బెట్టకూడదని, ఎక్కువ సార్లు బియ్యం కడగవద్దని సూచించారు. భోజనంతో పాటుగా పిల్లలకు అందించే అరటిపండు, బొప్పాయి, క్యారెట్, చిక్కీలు, రాగి జావ, గుడ్డు, ఆకు కూరల వల్ల కలిగే లాభాల గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ సురేష్, గౌతమి, అకౌంటెంట్ హేమలత, అటెండర్ సుకన్య సీఆర్పీ లు సుజాత, హిమవతి, రాజేశ్వరి, కవిత, ఐఆర్టీ ఉపాధ్యాయుని పద్మావతి, వంట ఏజెన్సీ నిర్వాహకులు, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ రోజు పట్టణంలో 144 సెక్షన్ అమలు : అర్బన్ సీఐ శంకర్ రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: సాధారణ ఎన్నికల కౌంటింగ్ జరిగే జూన్ 4వ తేదీ పులివెందుల పట్టణంలో 144 సెక్షన్ మరియు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలు చేయడం జరుగుతుందని ప్రజలు అనవసరంగా ఎవరు కూడా బయట వీధులలో తిరగరాదని గురువారం పులివెందుల సీఐ శంకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కౌంటింగ్ జరిగే జూన్ 4వ తేదీ పట్టణంలో మరియు గ్రామాలలో అన్ని దుకాణాలు, హోటల్స్ మూసివేయాలని అదే విధముగా పట్టణంలోకి అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఇతరులకు అనుమతి లేదని అన్నారు. పులివెందుల పట్టణంలో ఉన్న అన్ని లాడ్జిలు మరియు ఫంక్షన్ హాల్ యజమానులు 03.06.2024 తేదీ నుండి 05.06.2024 వ తేదీ వరకు ఎట్టి పరిస్థితుల్లో కూడా పోలీసు వారి అనుమతి లేకుండా ఎవరికి గదులు అద్దెకు ఇవ్వకూడదని తెలిపారు. విజయోత్సవ సభలకు, ర్యాలీలకు, ఊరేగింపులకు ఎట్టి పరిస్థితులలోనూ అనుమతి లేదని పోలీసు వారి అనుమతి లేనిదే ఏ కార్యక్రమంలో కూడా బాణాసంచా కాల్చరాదని అన్నారు. అన్ని పార్టీల కార్యాలయాల వద్ద తగిన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయా పార్టీల కార్యకర్తలను నియంత్రించుకోవాల్సిన బాధ్యత ఆ పార్టీ ముఖ్య నాయకులదే అని అన్నారు. పై నిబంధనలను పాటించి అందరూ శాంతిభద్రతల విషయంలో పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కూలిన మిద్దె...తృటిలో తప్పిన ప్రమాదం



కాశినాయన, మేజర్‌న్యూస్ : ఇంటిల్లపాది ఆదమరచి నిద్రిస్తున్నారు. ఒక్కసారిగా మిద్దె కూలింది. పిల్లలను, ముసలివాళ్లను ఒక్కసారిగా బయటకు లాక్కొని తృటిలో ప్రాణాపాయం నుండి తప్పించుకున్నారు. కడపజిల్లా కాశినాయన మండలం వరికుంట్ల దళితవాడకు చెందిన వరికుంట్ల చిన్నగురప్పకు చెందిన మిద్దె అర్ధరాత్రి సమయంలో ఒక్కసారిగా కూలిపోయింది.ఆ సమయంలో ఇంట్లోభార్య,పిల్లలు,తల్లితో కలిసి నిద్రిస్తున్నారు.అయితే ఒక్క సారిగా కూలుతున్న మిద్దె పైకప్పును గమనించిన చిన్నగురప్ప ఒక్కసారి గా మంచంలో ఉన్న పిల్లలను, తల్లిని, భార్యను బయటకు లాగి పడేసి పరిగెత్తారు.పై కప్పు కూలడంతో ఇంటిలోని బట్టలు,దాన్యం, వంట పాత్రలు నలిగిపోయాయి. దీంతో దాదాపు 3లక్షల రూపాయల మేరకు ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితులు వాపోతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన అధికారులకు విన్నవించుకుంటున్నారు.

## సబ్సిడీ వేరుశనగ విత్తనాలను అడ్డదారిలో అమ్మేసిన కార్యదర్శి

కె.వి పల్లి, మేజర్‌న్యూస్ : కె.వి పల్లి మండలం నూతన కాలువ రైతు భరోసా కేంద్రంలో మౌనిక అను ఆమె కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. గత వారంలో రైతులకు పంపిణీ చేయుటకు ఈనెల కేంద్రానికి వేరుశనగ విత్తన కాయలు వచ్చాయి. రైతులకు 30 కిలోల బస్తా 1750 రూపాయలకు సబ్సిడీ ధరతో అమ్మాల్సి ఉంది. నిబంధనల మేరకు పాస్ బుక్ ఉన్న రైతుకు రెండు బస్తాల ఇవ్వాల్సి ఉంది. రైతుల దగ్గర డబ్బులు తీసుకుని బయోమెట్రిక్ వేలు పెట్టిన తర్వాత రసీదు తీసుకుని గోడౌన్ కు వెళ్లి విత్తన కాయలు తీసుకోవాల్సి ఉంది. అయితే రైతు భరోసా కేంద్రం కార్యదర్శి మౌనిక నిబంధనలను తుంగలో తొక్కి మర్రిపాడుకు చెందిన మహబూబ్ భాష అనే దళారి వ్యాపారస్తుడికి 30 కిలోల వేరుశనగ బస్తాను 2050 రూపాయలకు మేరకు 130 బస్తాలను గురువారం అమ్మినట్లు మండల వైసీపీ కన్వీనర్ వెంకటరమణారెడ్డితో పాటు ఐదు మంది రైతులు గురువారం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎమ్మెల్యే ఏవో శ్రావణి కి చరవాణి ద్వారా ఫోన్ చేసి గోడౌన్ వెంటనే తనిఖీ చేసి మౌనికను సస్పెండ్ చేయుటకు ప్రతిపాదనలను జిల్లా పాలన అధికారికి పంపాలని తాను కూడా జిల్లా కలెక్టర్ కు చరవాణి ద్వారా ఫిర్యాదు చేస్తానని చింతల తెలిపారు.

## జూన్ 1న రాష్ట్రస్థాయిలో బండలాగుడు పోటీలు

కాశినాయన, మేజర్‌న్యూస్ : కాశినాయన మండలం ఉప్పలూరు గ్రామంలో జూన్ 1 శనివారం శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి తిరుణాల మహోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ముత్తుముల రాజానారాయణరెడ్డి ఉప్పలూరు సర్పంచ్, ప్రచారకర్త బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుండి అభయాంజనేయ స్వామి గుడి ఆవరణము నందు పురోహితులు వారణాశి రమణయ్య ఆధ్వర్యంలో వేదపండితులచే ప్రత్యేకంగా యజ్ఞం పూజా కార్యక్రమాలు జరుగును. రాష్ట్రస్థాయి ఎద్ద బండ లాగుడు పోటీలు కలవు పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి ఒక లక్ష రూపాయలు రెండవ బహుమతి 70 వేల రూపాయలు మూడో బహుమతి 40 వేల రూపాయలు నాలుగవ బహుమతి 20వేల రూపాయల బహుమతులు ప్రకటించినట్లు నిర్వహవులు తెలిపారు. బండలాగుడు పోటీలలో పాల్గొనే వారు ఉప్పలూరు సర్పంచ్ ఎం రాజా నారాయణరెడ్డి ఉప్పలూరు వారి సెల్ 9490 79 2999,9441932390 ను సంప్రదించవలసిందిగా తెలిపారు ఎద్ద బండ లాగు పోటీలలో పాల్గొనే వారు జూన్ 1న 2024 శనివారం మధ్యాహ్నం రెండు గంటల లోపు 800 రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించి దేవస్థానం వద్ద రసీదు పొందాలన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారులచే కోలాటములు కులుకు భజన చెక్కభజన జరుగును ఉదయం 8 గంటలకు గణపతి పూజ శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి వారికి మన్య సూక్త పురుష సూక్తములతో అభిషేకములు పంచామృత అభిషేకములు నూతన వస్త్ర అలంకరణలతో అష్టోత్తర శతనామ కార్యక్రమములుకలవు అనంతరం తీర్థ ప్రసాదములు ఈ తిరుణాల మహోత్సవంలో వేల వేల మంది పైగా భక్తులు పాల్గొని అభయాంజనేయ స్వామిని దర్శించుకుని సకల సౌభాగ్యములు పొందగలరని నిర్వాహకులు ఆశిస్తున్నారు ఈ తిరుణాలలో పాల్గొనే భక్తులకు రుచికరమైన భోజనముతో పాటు ట్యాంకర్ ద్వారా మజ్జిగ ఏర్పాటు చేస్తున్నారు. అని భక్తులు తెలిపారు

## విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలి

### జెవివి జిల్లా కార్యవర్గ సభ్యులు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: విద్యార్థులు విటమిన్లతో కూడిన పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ తెలిపారు.గురువారం గ్రంథాలయ అధికారి ఆఫ్రిది ఆధ్వర్యంలో జరిగిన వేసవి విజ్ఞాన శిబిరంలో దాదాపీర్ విద్యార్థులకు ఆహారం-ఆరోగ్యం అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దాదాపీర్ మాట్లాడుతూ విద్యార్థులు బేకరీలలో లభించే ఫాస్ట్ ఫుడ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. పండ్లు, కూరగాయలు, ఆకు కూరలు ఆహారంలో తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆహారంలో ఉప్పు తక్కువగా తీసుకోవడం వలన భవిష్యత్తులో బీపీ, చక్కెర వ్యాధి తదితర రోగాలు రావు అన్నారు. చిరుధాన్యాలైన కొర్రలు, అరికలు, సజ్జలు, రాగులు, జొన్నలతో చేసిన ఆహార పదార్థాలను తినాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు కొండా ప్రసాద్ రెడ్డి, ఖదీర్, మహబూబ్ బాషా, భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## జూన్ నెల పెన్షన్ నేరుగా బ్యాంకు ఖాతాలో జమ

### వికలాంగులు, 80 సం॥ పైబడిన వారికి ఇంటి వద్దని పెన్షన్



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పురపాలక పరిధి నందు గల మొత్తం 7350 మంది పెన్షన్ దారుల్లో 4836 మంది పెన్షన్ దారులకు జూన్ నెల పెన్షన్ వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ జి.రమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మిగిలిన 2514 మంది పెన్షన్ దారులకు సచివాలయ సిబ్బంది జూన్ నెల ఒకటో తేదీ నుండి 5వ తేదీ వరకు వారి ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ మొత్తం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వికలాంగులు మరియు మెడికల్ పెన్షన్ దారులు మరియు ఆధార్ కార్డు బ్యాంకు ఖాతాకు అనుసంధానం లేని వారికి, గత నెల డిబిటి విఫలమైన వారికి, 80 సంవత్సరాలు వయసు పైబడిన వారికి వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా నేరుగా ఇంటి వద్దకు వచ్చి పెన్షన్ మొత్తం ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. మిగతా పెన్షన్ దారులకు ఆధార్ కార్డు కు అనుసంధానమైన మొబైల్ నెంబర్ కు సమాచారం వస్తుందని జూన్ ఒకటో తేదీ వారి బ్యాంకు ఖాతా నందు పెన్షన్ జమ చేయడం జరుగుతుందని తెలిపారు. కావున పెన్షన్ దారులు ఎవరు కూడా సచివాలయం వద్దకు కాని ఏ ఇతర కార్యాలయం వద్దకు కాని వెళ్ళనవసరం లేదని తెలిపారు.

## మళ్ళీ అధికారం వైఎస్సార్ సీపీదే

### వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి పస్తం అంజి



కడప ఏడురోడ్లు మేజర్‌న్యూస్: జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక సంఖ్యలో ఓటింగ్ శాతం నమోదైందని దీన్ని బట్టి మళ్లీ తమ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి రాబోతోందని, రెండో సారి డైనమిక్ లీడర్ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాబోతున్నారని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు పస్తం అంజి ఆశాభావం వ్యక్తంచేశారు. గురువారం ఆయన మీడియాతో మా ట్లాడుతూ గత 5 సంవత్సరాల కాలంలో వైఎస్ జగన్ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించారని చెప్పారు. దీంతో కృతజ్ఞతగా కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువత, మహిళలు, వృద్ధులు పెద్ద ఎత్తున ఓటింగ్ లో పాల్గొని ప్రజా నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి మద్దతు తెలిపారని చెప్పారు. టిడిపి అధినేత చంద్రబాబు ఎన్ని అపద్దాలు చెప్పినా ప్రజలు నమ్మరని చెపారు.కడప అభ్యర్థి ఎస్ బి అంజాద్ భాషా, ఎం పి అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నారని అన్నారు

# ప్రమాదం జరిగితే కానీ చర్యలు ఉండవా!

### అనుంపల్లిఫారెస్ట్ చెక్‌పోస్టు దగ్గరలో స్పీడ్ బ్రేకర్లు వేసి మార్కింగ్ మరిచిన వైనం

చిట్వేలి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి రాపూర్ రోడ్డు ఇటీవల జరిగిన ప్రమాదాలలో వ్యక్తులు కూడా మరణించడం జరిగింది ఇటీవల బాకరపురం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్పీడ్ బ్రేకర్లు లేక వాహనాన్ని స్లో చేసే విధానం ఉండి ఉంటే ప్రమాదం జరిగి ఉండేది కాదేమో నష్టం జరిగిపోయిన తర్వాత చర్యలు తీసుకోవడం సంబంధిత డిపార్ట్మెంట్ల వారికి అలవాటు అయిపోయింది ప్రస్తుతం ఆ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు వేసి సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయడం సంతోషం అయినప్పటికీ కానీ అనుంపల్లి దగ్గర ఫారెస్ట్ చెక్ పోస్ట్ సమీప ప్రాంతంలోస్పీడ్ బ్రేకర్లు వేశారు మార్కింగ్ మరిచారు. దీనిని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు పోయినప్పటికీ ఇంతవరకు వాటి పైన ఎలాంటి చర్య తీసుకోకుండా ఉండడం నిర్లక్ష్యానికి అర్థం పడుతుంది ఇలా ప్రమాదాల జరిగితే కానీ నిర్ణయాలు తీసుకోరా అని విమర్శలు సంబంధిత డిపార్ట్మెంట్ పైన విమర్శలు వస్తున్నాయి. చిట్వేలిలో పాత చర్చికి దగ్గర భారీ వృక్షము ఎండిపోయి ఉంటే తొలగించే వారు లేక సమీప ప్రాంత ప్రజలు భయాందోళనలో ఉన్నారుచిట్వేలి రాపూర్ రోడ్డు ఫారెస్ట్ చెక్ పోస్ట్ కు దగ్గరలో అనుంపల్లి గ్రామ సమీపంలో రోడ్ల భవనాల శాఖ వారు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు అంతవరకు బాగానే ఉన్నా వారు చేసిన చిన్న పొరపాటు చాలామందికి అక్కడ ప్రమాద గంటికలు మోగిస్తున్నాయి వర్షాకాలంలో సరిహద్దు ప్రాంతం నుంచి వేగంగా వస్తున్న ద్విచక్ర వాహనదారులకు అవి సమస్యగా తయారయ్యాయి స్పీడ్ బ్రేకర్‌లు ఉన్న విషయం తెలియక వారు వేగంగా ప్రయాణించడంతో గురువారం సాయంత్రం జరిగిన ప్రమాదం అక్కడ ఉన్న ప్రజలను ఉలిక్కిపడేలా చేసింది అదృష్టవశాత్తు చిన్నదెబ్బలతో బయట పడ్డారు వెనక ఉన్న వ్యక్తి కింద పడడంతో చుట్టుపక్కల ఉన్న ప్రజలు భయపడ్డారు కానీ వెంటనే ప్రజలు అతనికి సహాయం చేసి మరలా అతనిని అదే బైక్లో ఎక్కించి పంపించారు ఇప్పటికైనా రోడ్ల భవనాల శాఖ వారు చిన్న చిన్న తప్పిదాలే రేపటి పెద్ద ప్రమాదాలకు కారణం కాకుండా ఉండాలంటే తక్షణమే చర్య తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలి



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: మండలం పరిధిలోని అన్ని పంచాయతీలలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలో ఏర్పాటు చేయాలని ఎంపీడీవో కి వినతి పత్రం ఇచ్చారు. రాష్ట్రంలో రోజురోజుకు,భూగర్భ జలమట్టం క్షీణించి ప్రమాదకరంగా మారుతుంది దీనిని అధికమింకుంటే భవిష్యత్తు తరాలకు త్రాగునీటి సమస్య ఎక్కువై పోతుంది ఊదాహరణకు ఢిల్లీ,బెంగళూరు పట్టణాలలో నీటికొరత మాదిరిగా మనకు ఆపరిస్థితి రాకుండా వుండాలంటే భూగర్భ జలంనీటి మట్టం పెంచుకోవం కోసం కడప జిల్లా ప్రొద్దుటూరు మండలం పరిధిలోని మండలం ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని, అక్రమ నీటి కొళాయిలు కనెక్షన్లు తొలగించాలని మండల పరిధిలోని వాటర్ ప్లాంట్లకు తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని, చెరువులు కుంటలు కాలువలో ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అక్రమనలు తొలగించాలని సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులను అనుసరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జి ఓ ఎం ఎస్ నెంబర్ 188 అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ షరీఫ్, శేఖర్, బాష పుల్లయ్య. రవికిషోర్, దస్తగిరి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు

## బీసీ కాలనీలో నీటి సమస్యను పరిష్కరించండి

### రామనపల్లి మహిళలు



చెన్నూరు మేజర్‌న్యూస్ : మండలంలోని రామనపల్లి బీసీ కాలనీలో గత నాలుగు నెలలుగా త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని బీసీ కాలనీ మహిళలు గురువారం సమస్యను గ్రామపంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా వారు గ్రామ సచివాలయానికి వచ్చి అర్జీ రాసి సమస్యను పరిష్కరించాలని విన్నవించారు. బీసీ కాలనీలో గత నాలుగు నెలలుగా తమకు నీరు అందడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయ పనులు, కూలి పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికొచ్చేసరికి నీరు తమకు అందడం లేదని అరకొరగా నీరు వస్తే అవే పట్టుకోవలసి వస్తుందని మహిళలు వాపోయారు. కాలనీలో నీరు అందకుండా పోతున్నదని తమకు త్రాగునీటి వసతి కల్పించాలని ప్రజాప్రతినిధులను, అధికారులను కోరినప్పటికీ తమ సమస్య తీర్చలేదని మహిళలు పేర్కొన్నారు.బీసీ కాలనీలో త్రాగునీటి సమస్యను వెంటనే తీర్చాలని ఈ సందర్భంగా వారు అధికారులను డిమాండ్ చేశారు.

## 1న చెన్నూరులో హనుమజ్జయంతి ఉత్సవాలు

చెన్నూరు మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన చెన్నూరులోని బ్రాహ్మణ వీధిలో వెలసియున్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో జూన్ ఒకటో తేదీన హనుమజ్జయంతి ఉత్సవాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ చర్యలు చెపట్టారు. పుష్పగిరి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ అభినవ ఉద్దండ విద్య శంకర భారతి స్వామి వారి ఆశీస్సులతో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఉదయం ఐదు గంటలకు వేద పండితులు సుప్రభాత సేవతో పూజలు ప్రారంభించనున్నారు. ఉదయం 5.30గంటలకు మూల విరాట్ విగ్రహములకు అభిషేక,అలంకరణ నిర్వహించనున్నారు. తదుపరి ఉదయం 8 గంటలకు ఆలయానికి వచ్చే భక్తులకు సర్వదర్శనం ఏర్పాట్లు చేశారు. ఉదయం 8:30 గంటలకు శ్రీ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహమునకు వేద పండితుల చేతుల మీదుగా ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహిస్తారు.భక్తులు పంచామృతాన్ని తయారు చేసుకొని ఆలయానికి వచ్చి ఉత్సవ విగ్రహానికి తమ స్వహస్తాలతో స్వయంగా అభిషేకం చేసుకోవచ్చని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలియజేశారు.ఈ అవకాశాన్ని భక్తులందరూ వినియోగించుకోవాలని కోరారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి చెన్నూరుకు చెందిన గలిజర్ల సాంబరాజు వారి కుటుంబ సభ్యులు చేతుల మీదుగా అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.సాయంత్రం 4 గంటల నుంచి శ్రీ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాన్ని గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించనున్నారు.

## శివాలయంలో హుండీ చోరీ

పెండ్లిమర్రి మేజర్‌న్యూస్: మండలంలోని గుర్రాల చింతలపల్లె గ్రామంలో ఉన్న శివాలయంలో బుధవారం రాత్రి చోరీ జరిగింది.కొద్ది నెలల కిందట గుర్రాల చింతల పల్లె గ్రామంలో నూతనంగా శివాలయం నిర్మించారు. ఈ దేవాలయంలో బుధవారం రాత్రి దొంగలు తలుపులకు ఉన్న తాళాలు పగలగొట్టి లోనికి ప్రవేశించి హుండీలో ఉన్న నగదును దోచుకెళ్లారు. ఈ విషయాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రూరల్ సీఐ నాగరాజు, ఎస్సై హరిప్రసాద్‌లు దేవాలయాన్ని పరిశీలించారు. దేవాలయ ప్రాంతాన్ని డాగ్ స్క్వాడ్‌తో తనిఖీ చేయించారు.

# ప్రైవేటు పాఠశాలల్లో దోపిడి

### చోద్యం చూస్తున్న అధికారులు - విద్యార్ధి సంఘాల ఆందోళన




రాజంపేట, మేజర్‌న్యూస్ : సిబిఎస్ఈ, ఐఐటీ, ఒలంపియాడ్ పేరుతో ప్రైవేటు పాఠశాలలు విద్యార్థులను వంచిస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు నేతి నాగేశ్వర, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ సర్వేపల్లి ఆరోపించారు. పట్టణంలోని కొన్ని ప్రైవేటు పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చుకొని పాఠ్యపుస్తకాల పేరుతో వేలకు వేలు దోచుకుని, నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్న ప్రైవేట్ పాఠశాలల ఆగడాలను నిరసిస్తూ గురువారం మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట విద్యార్థి సంఘాలు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వర, నరసింహ మాట్లాడుతూ పట్టణంలోని శిరిడి సాయి రెయిన్బో, బిఎస్సి ప్రైమరీ స్కూల్, కింగ్ బ్రిడ్జ్, వి.బి స్కూల్, ఐడిల్ స్కూల్, ఫ్యూచర్ మైండ్ పాఠశాలలు వసతి గృహాలను పాఠశాలలుగా మలచుకుని, కనీస వసతులు కల్పించకుండా సిబిఎస్ఈ, ఐఐటీ, ఒలంపియాడ్ పేరుతో తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇన్ఫాంట్ జీసస్ హై స్కూల్, అక్షర, నలంద, బి.వి.యన్ పాఠశాలలు అక్రమ అడ్మిషన్లకు పాల్పడుతూ అధిక ధరలకు విచ్చలవిడిగా పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. సీబీఎస్ఈ, ఐఐటి, ఒలంపియాడ్ పేర్లతో విచ్చలవిడిగా ప్రచారాలకు పోతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, తక్షణమే విద్యాశాఖ అధికారులు పై పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రెడ్డయ్య, వెంకటాద్రి, నవీన్, పిడిఎస్యు నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు సేవలు నిల్

మొదటిపేజీ తరువాయి

సహకరిస్తున్నందుకు అధికారులకు అందుతున్న ప్రతిఫలం అంతా ఇంతా కాదు. అలాగే పంచాయతీరాజ్ శాఖలో కూడా సామాన్యుల దగ్గర ముక్కు పిండి వసూలు చేస్తున్న పన్నులు , నాయకుల దగ్గర కొందరు పరపతి ఉన్న వారి దగ్గర మాత్రం వసూలు చేయడం లేదు. మరి నిబంధనల మేర ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఉన్న అధికారులే నిబంధనల మేర నడుచుకోకుండా ఒక్కొక్కరికి ఒక్క నిబంధనలను పెడుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నారు. మరి వీరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేటప్పుడు అందరినీ సమానంగా చూడాలని చెప్పారో లేక తెల్ల చొక్కాలను ఒక విధంగా, పచ్చ నోట్లు ఉన్న వారిని మరో విధంగా, సామాన్యులను మరో విధంగా చూడాలని చెప్పారో అర్థం కావడం లేదు కానీ, ప్రభుత్వ కార్యాలయాలలో సామాన్యులకు మాత్రం సేవలు అందేందుకు అష్ట కష్టాలు పడాల్సిందే. మరి న్యాయం చేయాల్సిన వారే ప్రజలు కార్యాలయాల వద్దకు వచ్చేందుకు భయపడేలా చేస్తున్నారంటే వారికి ఇచ్చిన బాధ్యతలు ఎలా నిర్వహిస్తున్నారో ఇట్టే అర్థమవుతుంది. మరి చూడాలి డబ్బే ప్రధానం అనుకునే కొందరు అధికారుల తీరు వలన వ్యవస్థ మొత్తానికి చెడ్డ పేరు రాకూడదు అనుకుంటే ఇప్పటికైనా సామాన్యులకు మెరుగైన సేవలు అందించి న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

## సంబరాలకు అనుమతి తప్పనిసరి డీఎస్పీ సూర్య భాస్కర్




నిమ్మనపల్లె మేజర్‌న్యూస్: కౌంటింగ్ తర్వాత విజయోత్సవ సంబరాలకు పోలీస్ అనుమతి తప్పనిసరి అని ఎలక్షన్ డీఎస్పీ సూర్య భాస్కర్ సూచించారు. నిమ్మనపల్లె ఎస్ఐ లోకేశ్ రెడ్డితో కలసి మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో పర్యటించారు. ఎన్నికల ఫలితాల అనంతరం బాణాసంచా పేల్చేందుకు కూడా అనుమతి తీసుకోవాలన్నారు. శాంతియుత వాతావరణంలో సంబరాలు చేసుకునేలా చూడాలని ఎస్ఐ, సీఐలకు సూచించారు.

# బోసిపోతున్న థియేటర్లు

**సినీ రంగానికి మకుటం జమ్మలమడుగు నగరం**
**నేడు సినీ ప్రేమికులు లేక సినిమా థియేటర్లు వెల... వెల**
**ఓటిటి ప్లాన్ బోసిపోతున్న థియేటర్లు**
**సినీ రంగానికి మకుటం జమ్మలమడుగు నగరం**
**ఓటిటి ప్లాన్ లతో యాజమాన్యం కుదేల్**
**వేసవి కలెక్షన్లకు, సార్వత్రిక ఎన్నికలు, ఐపీఎల్ ఎఫెక్ట్**
**ఇప్పటికే ధనలక్ష్మి, అలంకార్,థియేటర్లు మూసివేత**

జమ్మలమడుగు మేజర్ న్యూస్ : రాజకీయాలకే కాకుండా సినీ రంగానికి మకుటం లాంటి జమ్మలమడుగు పట్టణంలో నానాటికి సినీ ప్రేమికులు తగ్గిపోతున్నారు. సినీ హీరో, హీరోయిన్, అభిమానులతో నిత్యం కోలాహాలంగా ఉండే థియేటర్లు నేడు సినీ ప్రేక్షకులు లేక.. జమ్మలమడుగు నగరంలో సినిమా థియేటర్లు బోసిపోతున్నాయి. అభిమాను హీరోల భారీ కటౌట్లు...... పూల దండలు పాలాభిషేకాలు. క్షీరాభిషేకాలు.. కేక్ కటింగ్‌లతో కలకలలాడే థియేటర్లు నేడు అభిమానులు.. అభిమాన సంఘాల హడావిడి లేక థియేటర్లు వెలవెలబోతున్నాయి. ఇప్పటికే సార్వత్రిక ఎన్నికల సంగ్రామం ముగిసి... ఫలితాల కోసం ఉత్కంఠంగా ఒకవైపు ఎదురు చూస్తుంటే.. మరోవైపు ఐపీఎల్ మ్యాచ్లు మరింత వేడిని రగిలిస్తూ టీవీ స్క్రీన్ లకు ప్రేక్షకులు అతక్కపోయేలా చేస్తున్నాయి. వీటన్నిటి పరిస్థితుల నేపథ్యంలో జమ్మలమడుగు పట్టణంలోని థియేటర్ అన్నీ వెలవెలబోతూ... ప్రేక్షకుల లేక యాజమాన్యానికి తీవ్ర నష్టాలను తెప్పిస్తున్నాయి. గతంలో జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, కొన్ని కిలోమీటర్ల నుంచి అభిమానులు నగరానికి తరలి వచ్చేవారు. సినీ ప్రేక్షకుల అభిలాషకు అనుగుణంగా కాలక్రమేనా, మల్టీ స్క్రీన్ థియేటర్లు కూడా జమ్మలమడుగు నగరంలో అందుబాటులోకి తెచ్చారు. తొలుత ఈ థియేటర్లకు క్రేజ్ ఉన్నప్పటికీ ఓటిటి అందుబాటులోకి వచ్చిన తరువాత థియేటర్లపై సినీ ప్రేక్షకులకు మక్కువ తగ్గింది. ప్రముఖ హీరోల సినిమాలే కాకుండా చిన్న చిన్న సినిమాలను కూడా ఆదరించే నగరవాసులలో ఇప్పుడు అనాసత్తత ఏర్పడింది. ముఖ్యముగా వేసవికాలంలో జమ్మలమడుగు నారాపురం వెంకటేశ్వర స్వామి తిరుణాల సందర్భంగా థియేటర్లో సినీ ప్రేక్షకులు అభిమానులతో ప్రతి సంవత్సరం సినిమా థియేటర్లు కలకలలాడేవి.జమ్మలమడుగు ప్రాంతమంతా సినీ ప్రేక్షకులతో నిత్యం తిరుణాల సందర్భంగా కిటకిటలాడేది. అలాంటిది ఈ వేసవి ప్రేక్షకులు లేక థియేటర్లు, రహదారులు సైతం వెలవెలబోతున్నాయి. వేసవి సందడి థియేటర్ల వద్ద మచ్చుక కూడా కనిపించడం లేదు. సెలవుల్లో ముఖ్యంగా పిల్లలతో కలిసి కుటుంబ సభ్యులంతా సినిమా థియేటర్లకు వెళ్లి ఉల్లాసంగా గడిపేవారు. కానీ కొన్ని సినిమాలు నేరుగా ఓటీడి ద్వారా రిలీజ్ చేయడం, మరికొన్ని సినిమాలకు రిలీజ్ అయిన కొద్ది రోజులు ఎవరిలోనే ఓటిటి ప్లాట్ఫారంలో అందుబాటులోకి వస్తున్నాడంతో అత్యధిక శాతం మంది ఇంటి వద్దనే సినిమాలు చూస్తూ థియేటర్లకు రావడానికి ఇష్టపడడం లేదు.

## మెప్పించే సినిమాల కొరతతో తగ్గుతున్న ప్రేక్షకులు

ఈ ఏడాది సంక్రాంతి పండుగ సమయంలో విడుదలైన పెద్ద సినిమాలలో గుంటూరు కారం తప్ప చెప్పుకోదగ్గ హిట్టు కొట్టకపోయినా కలెక్షన్ల పరంగా మెప్పించింది, డీజే టిల్లు, స్క్వేర్, హనుమాన్ సినిమాలే ప్రేక్షకులను బాగా మెప్పించడంతో పాటు, థియేటర్లకు ప్రేక్షకులను రప్పించేలా చేశాయి. తదుపరి నేటి వరకు చెప్పుకోదగ్గ సినిమా ఒక్కటి కూడా రాకపోవడం, వచ్చిన సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టడంతో సినీ ప్రేక్షకులు కూడా థియేటర్ల వైపుకు కన్నెత్తి చూడడం లేదని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. ఇటీవల వచ్చిన చిన్న చిన్న సినిమాలు ప్రేక్షకుల ఆదరణకు నోచుకోకపోవడంతో థియేటర్లు ఖాళీగానే దర్శనమిస్తున్నాయి. సుమారు నాలుగు నెలలుగా ఈ రాష్ట్రంలో ఇదే పరిస్థితి కొనసాగుతున్నది యాజమాన్యం మాత్రం చేసేదేమీ లేక థియేటర్లలో పని చేస్తున్న సిబ్బంది కోసం థియేటర్లను నడుపుతున్నారు. కొందరు పాత సినిమాలనే మళ్లీ ప్రదర్శించడం ద్వారా ఆర్థికంగా నష్టపోవడం లేదని వెనుకడుగు వేస్తున్నారు. టికెట్ ధరలతో బెంబేలు థియేటర్లతో టికెట్ ధరలు సగటు ప్రేక్షకుడికి భారంగా మారిపోయాయి. గతంలో ఒక్కో థియేటర్లు కనీసం నాలుగైదు క్లాసులు ఉండేవి. తక్కువ ధరకు టికెట్ లభిస్తుండడంతో సామాన్య ప్రేక్షకుల ఆదరణ లభించేది. కానీ ప్రస్తుతం అధిక శాతం థియేటర్లలో రెండు క్లాసులకే పరిమితమవుతుంది. అది ధర ఎక్కువ ఉండడంతో రోజు కూలీలు ఇతర సామాన్యులు థియేటర్ వైపు రావడం లేదు. గతంలో మాదిరిగా ఎక్కువ క్లాసులు అందుబాటులో వస్తే ఏడాది పోదువు కూడా థియేటర్లు కళకళలాడుతాయని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## వేసవి కలెక్షన్లకు, సార్వత్రిక ఎన్నికలు, ఐపీఎల్ ఎఫెక్ట్ ఇప్పటికే ధనలక్ష్మి, అలంకార్,థియేటర్లు మూసివేత

రాజకీయాలకే కాకుండా సినీ రంగానికి మకుటం లాంటి జమ్మలమడుగు పట్టణంలో నానాటికి సినీ ప్రేమికులు తగ్గిపోతున్నారు. సినీ హీరో, హీరోయిన్, అభిమానులతో నిత్యం కోలాహాలంగా ఉండే థియేటర్లు నేడు సినీ ప్రేక్షకులు లేక..జమ్మలమడుగు నగరంలో సినిమా థియేటర్లు బోసిపోతున్నాయి. అభిమాను హీరోల భారీ కటౌట్లు. పూలదండలు పాలాభిషేకాలు.. క్షీరాభి షేకాలు... కేక్ కటింగ్ లతో కలకలలాడే థియేటర్లు నేడు అభిమానులు,,, అబిమాన సంఘాల హడావిడి లేక థియేటర్లు వెలవెలబోతున్నాయి. ఇప్పటికే




సార్వత్రిక ఎన్నికల సంగ్రామం ముగిసి... ఫలితాల కోసం ఉత్కంఠంగా ఒకవైపు ఎదురు చూస్తుంటే.. మరోవైపు ఐపీఎల్ మ్యాచ్లు మరింత వేడిని రగిలిస్తూ టీవీ స్క్రీన్ లకు ప్రేక్షకులు అతక్కపోయేలా చేస్తున్నాయి. వీటన్నిటి పరిస్థితుల నేపథ్యంలో జమ్మలమడుగు పట్టణంలోని థియేటర్ అన్నీ వెలవెలబోతూ... ప్రేక్షకుల లేక యాజమాన్యానికి తీవ్ర నష్టాలను తెప్పిస్తున్నాయి. గతంలో జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, కొన్ని కిలోమీటర్ల నుంచి అభిమానులు నగరానికి తరలి వచ్చేవారు. సినీ ప్రేక్షకుల అభిలాషకు అనుగుణంగా కాలక్రమేనా, మల్టీ స్క్రీన్ థియేటర్లు కూడా జమ్మలమడుగు నగరంలో అందుబాటులోకి తెచ్చారు. తొలుత ఈ థియేటర్లకు క్రేజ్ ఉన్నప్పటికీ ఓటిటి అందుబాటులోకి వచ్చిన తరువాత థియేటర్లపై సినీ ప్రేక్షకులకు మక్కువ తగ్గింది. ప్రముఖ హీరోల సినిమాలే కాకుండా చిన్న చిన్న సినిమాలను కూడా ఆదరించే నగరవాసులలో ఇప్పుడు అనాసత్తత ఏర్పడింది. ముఖ్యముగా వేసవికాలంలో జమ్మలమడుగు నారాపురం వెంకటేశ్వర స్వామి తిరుణాల సందర్భంగా థియేటర్లో సినీ ప్రేక్షకులు అభిమానులతో ప్రతి సంవత్సరం సినిమా థియేటర్లు కలకలలాడేవి.జమ్మలమడుగు ప్రాంతమంతా సినీ ప్రేక్షకులతో నిత్యం తిరుణాల సందర్భంగా కిటకిటలాడేది. అలాంటిది ఈ వేసవి ప్రేక్షకులు లేక థియేటర్లు, రహదారులు సైతం వెలవెలబోతున్నాయి.వేసవి సందడి థియేటర్ల వద్ద మచ్చుక కూడా కనిపించడం లేదు.సెలవుల్లో ముఖ్యంగా పిల్లలతో కలిసి కుటుంబ సభ్యులంతా సినిమా థియేటర్లకు వెళ్లి ఉల్లాసంగా గడిపేవారు. కానీ కొన్ని సినిమాలు నేరుగా ఓటీడి ద్వారా రిలీజ్ చేయడం, మరికొన్ని సినిమాలకు రిలీజ్ అయిన కొద్ది రోజులు ఎవరిలోనే ఓటిటి ప్లాట్ఫారంలో అందుబాటులోకి వస్తున్నాడంతో అత్యధిక శాతం మంది ఇంటి వద్దనే సినిమాలు చూస్తూ థియేటర్లకు రావడానికి ఇష్టపడడం లేదు.

## మెప్పించే సినిమాల కొరతతో తగ్గుతున్న ప్రేక్షకులు.

ఈ ఏడాది సంక్రాంతి పండుగ సమయంలో విడుదలైన పెద్ద సినిమాలలో గుంటూరు కారం తప్ప చెప్పుకోదగ్గ హిట్టు కొట్టకపోయినా కలెక్షన్ల పరంగా మెప్పించింది, డీజే టిల్లు, స్క్వేర్, హనుమాన్ సినిమాలే ప్రేక్షకులను బాగా మెప్పించడంతో పాటు, థియేటర్లకు ప్రేక్షకులను రప్పించేలా చేశాయి. తదుపరి నేటి వరకు చెప్పుకోదగ్గ సినిమా ఒక్కటి కూడా రాకపోవడం, వచ్చిన సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టడంతో సినీ ప్రేక్షకులు కూడా థియేటర్ల వైపుకు కన్నెత్తి చూడడం లేదని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. ఇటీవల వచ్చిన చిన్న చిన్న సినిమాలు ప్రేక్షకుల ఆదరణకు నోచుకోకపోవడంతో థియేటర్లు ఖాళీగానే దర్శనమిస్తున్నాయి. సుమారు నాలుగు నెలలుగా ఈ రాష్ట్రంలో ఇదే పరిస్థితి కొనసాగుతున్నది యాజమాన్యం మాత్రం చేసేదేమీ లేక థియేటర్లలో పని చేస్తున్న సిబ్బంది కోసం థియేటర్లను నడుపుతున్నారు. కొందరు పాత సినిమాలనే మళ్లీ ప్రదర్శించడం ద్వారా ఆర్థికంగా నష్టపోవడం లేదని వెనుకడుగు వేస్తున్నారు. టికెట్ ధరలతో బెంబేలు థియేటర్లతో టికెట్ ధరలు సగటు ప్రేక్షకుడికి భారంగా మారిపోయాయి. గతంలో ఒక్కో థియేటర్లు కనీసం నాలుగైదు క్లాసులు ఉండేవి. తక్కువ ధరకు టికెట్ లభిస్తుండడంతో సామాన్య ప్రేక్షకులఆదరణ లభించేది. కానీ ప్రస్తుతం అధిక శాతం థియేటర్లలో రెండు క్లాసులకే పరిమితమవుతుంది. అది ధర ఎక్కువ ఉండడంతో రోజు కూలీలు ఇతర సామాన్యులు థియేటర్ వైపు రావడం లేదు.



## శ్రీశ్రీశ్రీ మారెమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



సుండుపల్లి, మేజర్‌న్యూస్ : అమ్మలగన్న అమ్మ భక్తుల పాలిట కొంగు బంగారం, భక్తుల కోరికలు తీర్చే కల్పవల్లి, సంతాన దేవత అయినటువంటి శ్రీ శ్రీ శ్రీ మారెమ్మ తల్లి కి గురువారం రోజు తిరుణాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుండుపల్లి మండలం పెద్దినేని కాలువ గ్రామపంచాయతీ బట్ట రాజు గారి పల్లె లో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ మారెమ్మ అమ్మవారికి తిరణాలు బాగమైన గురువారం రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. రాత్రి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి, రంగుల రంగుల విద్యుత్ అలంకరణలతో చాందిని బండ్లు తిరుగుతాయని,ఆలయ అభివృద్ధి కొరకు,మరియు తిరుణాల కొరకు పెద్దనేని కాలువ గ్రామపంచాయతీ ప్రజలు, కృషి చేసి విరాళాలు అందజేశారు. అలాగే శుక్రవారం రోజు రాత్రి హరికథ కళాక్షేపము మరియు శ్రీ శ్రీ మారెమ్మ అమ్మవారి దగ్గర భక్తాదులకు అన్న కార్యక్రమం చేయించబడుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు వెంకటేష్ నాయక్ వారి బంధుమిత్రులు తెలియజేశారు.

## సమాజంలో సైన్స్ పాత్ర చాలా ముఖ్యమైనది జె.వి.వి

యర్రగుంట్ల మేజర్‌న్యూస్ : గ్రంథాలయలలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో గురువారం జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బాలబయన్న సమాజంలో సైన్స్ పాత్ర అనే అంశంపై విద్యార్థులకు తెలియజేస్తూ ప్రకృతి సూత్రాలను పట్టుకొని కొంతమంది మాంత్రికులుగా, భూత వైద్యులుగా చలామనవచ్చు, మాకు ఎన్నో మంత్రాలు ఉన్నాయని, మీ సమస్యలను పరిష్కరిస్తామని, ఏవేవో కొన్ని మ్యాజిక్కులు జిమ్మిక్కులు చేసి ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు గా అస్సలాభం ప్రదర్శించి పేద ప్రజలను మూఢనమ్మకాల్లో నుంచి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రజలు అలాంటి వారి బారిన పడకుండా ఉండాలంటే కొన్ని మ్యాజిక్కులు కూడా తెలిసి ఉండాలని, అలాంటి సైన్స్ మ్యాజికులు హస్త లాగాలను పిల్లలకు నేర్పించి, వారి చేత చేయించారు. అనంతరం గ్రంధాల అధికారి ఉమాదేవి మాట్లాడుతూ గ్రంథాలయంలో జరుగుతున్నటువంటి వేసవి విజ్ఞాన శిబిరం పిల్లలకు చదువులతో పాటు, చైతన్యవంతమైన కార్యక్రమాలు పిల్లలకి ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. జన విజ్ఞాన వేదిక నాయకులు రాంప్రసాద్ రెడ్డి, ఫరూక్, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత సంపత్‌ని చంపిన వారిని శిక్షించాలి



రాయచోటి,మేజర్ న్యూస్: నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా-జాతీయ కార్యదర్శి రాజ్ సంపత్ కుమార్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ చీఫ్ సెక్రటరీ అమీర్, పట్టణ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హిందూపురానికి చెందిన కాంగ్రెస్ అనుబంద ఎన్.ఎస్.యు.ఐ. విద్యార్థి సంఘం జాతీయ కార్యదర్శి, యువ న్యాయవాది సంపత్ కుమార్ దారుణ హత్యకు గురై ధర్మవరం చెరువు ప్రాంతంలో మృతదేహం లభ్యమయినదని అందరికీ తెలిసిందే, సంపత్ కుమార్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లా డుతూ ఒక మనిషిని చంపడమనేది తీవ్రంగా ఖండించదగ్గవిషయం, ఇది ఒకహేయమైనచర్యగా వారు అభివర్ణించారు. హంతకులను వెంటనే పోలీసులు పట్టుకొని శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ తరపున వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు షేక్ అమీర్, సేవాదళ్ సెక్రటరీ షేక్ సద్దాం హుస్సేన్ పాల్గొన్నారు.

## సిఐటియు ఆవిర్భావ వేడుకలు జెండా ఆవిష్కరించిన పట్టణ అధ్యక్షుడు



జమ్మలమడుగు మేజర్ న్యూస్ : సిఐటియు ఆవిర్భావ వేడుకలు జెండా ఆవిష్కరించిన... సీఐటీయూ పట్టణ ఉపాధ్యక్షుడు ఎ. వినయ్ కుమార్, ఆటో స్టాండ్ యూనియన్ కార్యదర్శి నరేంద్రలు ఈ సందర్భంగా వారు సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం పాత బస్టాండ్ లోని ఆటో స్టాండ్ మరియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మస్టర్ పాయింట్ వద్ద మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి శేఖర్,నాగన్న సీఐటీయూ ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు 1970, మే 30న కలకత్తా నగరంలో సిఐటియు ఆవిర్భవించిందని పేర్కొన్నారు. 54 సంవత్సరాల కాలంలో ఉద్యోగులు, కార్మికులు, కర్షకుల కోసం అనేక పోరాటాలు, సమ్మెలు నిర్వహించిందని తెలిపారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 23 సమ్మెలు జరిగితే అందరినీ కలుపుకుని సిఐటియు పెద్దన్న పాత్ర పోషించిందని చెప్పారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన పదేళ్ల కాలంలో కార్మికుల పైన అనేక నిర్బంధాలు విధించిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఏరకంగా అమ్మాలనే ఆలోచన చేస్తూ ఉందని పేర్కొన్నారు. వీటిని ఏ విధంగా కాపాడాలి, పనిచేసే కార్మికులను, వారి కుటుంబాలను ఎలా కాపాడాలి అనే నినాదంతో పోరాటం నిర్వహిస్తుందని తెలిపారు. బిఎస్ఎన్ఎల్, పోస్టల్, ఎల్ఐసి, బ్యాంకింగ్, విశాఖ ఉక్కు పరిరక్షణకు రాజీలేని పోరాటం చేస్తుందని చెప్పారు. జిల్లాలో అంగన్వాడీల పోరాటాలకు సిఐటియు అండగా నిలిచిందని పేర్కొన్నారు. జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం కోసం నిర్వహించే పోరాటాల్లో సిఐటియు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న సంఘటిత అసంఘటిత రంగం కార్మికుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ ఉందని చెప్పారు. కార్మికుల వేతనాల పెంపు, ఈ ఎస్ ఐ, పి ఎఫ్, మహిళలకు ప్రత్యేక క్యాజువల్ లీవులు కోసం పోరాటాలు నిర్వహించి, సాధించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఆదాము,దివాకర్, కమాల్ బాషా , బాలు మరియు మున్సిపల్ కార్మికులు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## ఆలయ భూములు కౌలుకు వేలం పాట నిర్వహణ

సిద్ధవటం మండలం వెంకటాయపల్లె గ్రామంలోని శ్రీ అంబాపుర పార్థవేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన భూముల వేలం పాట గురువారం సిద్ధవటంలో నిర్వహించారు. రూ 120000 వచ్చినట్లు ఆలయ ఈవో మోహన్ రెడ్డి తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఈవో ఇన్స్పెక్టర్ శివయ్య, గ్రామస్తులు ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించామన్నారు.. 12. 76 ఎకరాల మాగాణి భూమిని వేలం పాటలో గ్రామానికి చెందిన పలువురు దక్కించుకున్నారన్నారు.

## మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : మదనపల్లె బెంగుళూరు రోడ్డు పప్పిరెడ్డి పల్లెలో చిల్లర దుకాణం నిర్వహిస్తున్న మహిళ మెడలో ఉన్న బంగారు గురువారం దొంగలు కొలుచు చోరీకి పాల్పడ్డట్లు తాలూకా సీఐ శేఖర్ తెలిపారు. స్థానిక బెంగళూరు రోడ్డు, ప్రధాన రహదారికి పప్పిరెడ్డిపల్లెకు చెందిన రామాచారి భార్య రత్నమ్మ చిల్లర దుకాణం నిర్వహిస్తోంది. ఎల్లో టీ షర్టు యువకుడు బైక్ లో వచ్చి, వాటర్ ప్యాకెట్ కావాలని 50రూపాయలు ఇచ్చి ఆమె చిల్లర ఇచ్చేలోపే మెడలోని చైన్ లాక్కుని పరారయ్యాడని సీఐ తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## ఏడు మంది జూదరులు అరెస్ట్

### ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : గురువారం రాత్రి పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ ఎస్సై.మల్లికార్జునరెడ్డి కి వచ్చిన సమాచారం మేరకు తన సిబ్బంది తో కలిసి పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల లాడ్జి వద్ద జూదం ఆడుతున్న ఏడు మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి రూ.4630/- నగదు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కానిస్టేబుల్ లు సుబ్బయ్య, మునీర్ భాష, దుగ్గిరెడ్డి పాల్గొన్నారు.

## కౌంటింగ్ రోజున ఘర్షణలకు పాల్పడి కేసుల్లో ఇరుక్కోవద్దు : సిఐ తులసీరామ్



చిన్నమండెం మేజర్ న్యూస్ జూన్ 4వ తేదీన కౌంటింగ్ సమయాల్లో ఫలితాలు వెలువడిన అనంతరం ఎలాంటి ఘర్షనుల కు పాల్పడి కేసుల్లో ఇరుక్కోవద్దని గురువారం రాయచోటి రూరల్ సిఐ తులసీరామ్ చిన్నమండెం పోలీస్ స్టేషన్లో 13 గ్రామ పంచాయతీల గల వివిధ పార్టీల నాయకులతో అన్నారు. జూన్ ఒకటో తేదీ నుండి అన్ని నియోజకవర్గాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని కౌంటింగ్ లో ఏజెంట్లుగా పోయే వ్యక్తులు సమాచారాన్ని గ్రామాలలో చేరవేయడం విజేత అయిన తర్వాత ఇతరులను చులకనగా మాట్లాడటం వంటివి జరగకూడదని ఆయన అన్నారు. రాజకీయాలు ఐదు గంటలకు ఒకసారి ఎన్నికలు జరిగిన సమయాల్లో గెలుస్తూ ఉంటారు ఓటమి జరుగుతూ ఉంటుంది గెలిచారని ఒక విధంగా గ్రామాల్లో చర్చించుకోవడం ఘర్షణలు పడటం పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు కావడం లాంటివి జరగకుండా ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి పోవాలని సోదరుభావం కలిగి ఉండాలని ఆయన నాయకుల సమావేశంలో తెలిపారు బెట్టింగులు కట్టుకోవ డం వాటితో సమస్యలు తెచ్చుకోవడం మంచిది కాదని అలాంటివి బెట్టింగులు కట్టుకోవడం మానేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో 13 గ్రామాల పంచాయతీల్లో గల వివిధ పార్టీల నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు కార్య కర్తలు గ్రామాల్లో గల ప్రజలు పాల్గొని చేతులు చాంచి ఘర్షణలకు పోమని ప్రమాణం చేయడం జరిగినది. కార్యక్రమంలో నాయకులతోపాటు చిన్న మండెం ఎస్సై రమేష్ బాబు హెడ్ కానిస్టేబుల్ నాయక్ దామోదర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో బండలాగుడు పోటీలు

కాశినాయన మేజర్ న్యూస్ కాశినాయన మండలంలోని ఉప్పులూరు గ్రామంలో జూన్ 1 వ తేదీ శనివారం శ్రీ అభయాంజనేయ స్వామి తిరుణాల మహోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సర్పంచ్ ముత్తుముల రాజనారాయణరెడ్డి , ప్రచారకర్త,సంఘసేవకులు బి యస్ నారాయణరెడ్డి తెలిపారు. ఉదయం 8 గంటల నుండి అభయాంజనేయ స్వామి గుడి ఆవ రణము నందు పురోహితులు, వేదపండితులచే ప్రత్యేకంగా యజ్ఞం పూజా కార్యక్రమాలు జరుగునని తెలిపారు. అనంతరం రాష్ట్రస్థాయి ఎడ్ల బండ లాగుడు పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందని పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి ఒక లక్ష రూపాయలు, రెండవ బహుమతి 70 వేల రూపాయలు, మూడో బహుమతి 40 వేల రూపాయలు, నాలుగవ బహుమతి 20వేల రూపాయల బహుమతులు ప్రకటించినట్లు నిర్వహావులు తెలిపారు. బండలాగుడు పోటీలలో పాల్గొనే వారు ఉప్పలూరు సర్పంచ్ రాజా నారా యణరెడ్డిని 9490 79 2999,9441932390 ను సంప్రదించ వలసిందిగా తెలిపారు. ఎడ్ల బండ లాగు పోటీలలో పాల్గొనే వారు జూన్ 1వ తేదీన శనివారం మధ్యాహ్నం రెండు గంటల లోపు 800 రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించి దేవస్థానం వద్ద రసీదు పొందాలన్నారు తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారులచే కోలాటములు కులుకు భజన చెక్కభజన జరుగును ఉదయం 8 గంటలకు గణపతి పూజ శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి వారికి మన్య సూక్త పురుష సూక్తములతో అభిషేక ములు పంచామృత అభిషేకములు నూతన వస్త్ర అలంకరణలతో అష్టోత్తర శతనామ కార్యక్రమములు అనంతరం తీర్థ ప్రసాదములు అన్నదానం ఏర్పాట్లు చేయడం జరుగుతుంది అని తెలిపారు.

## ఎక్కువ కేసులు రెఫెర్ చేయడం మానుకోవాలి

### - పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి - అడిషనల్ డిఎంఈ సూపరింటెండెంట్లకు ఏఐటీయుసి నాయకుల వినతి



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి ప్రభుత్వ సర్వజన భోదన ఆసుపత్రి నుంచి ఎక్కువ కేసులు స్థానికంగా చూడకుండా తిరుపతికి రెఫెర్ చేయడం మానుకోవాలని,ప్రైవేటు స్కాన్ సెంటర్లకు పంపుతున్న డాక్టర్లపై విచారణ చేపట్టాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మదనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి తోపు కృష్ణప్పలు డిమాండ్ చేశారు.గురువారం మదనపల్లి అడిషనల్ డిఎంఈ అండ్ సూపరింటెండెంట్ ప్రభుత్వ సర్వజన భోదన ఆసుపత్రికి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సాంబశివ,కృష్ణప్ప లు మాట్లాడుతూ మదనపల్లి ప్రభుత్వ సర్వజన భోదన ఆసుపత్రికి పరిసర ప్రాంతాల నుంచి ఇతర జిల్లాలు నుంచి ప్రతి రోజూ 800 పైబడి రోగులు వైద్యం కోసం వస్తున్నారని,బయిట ప్రైవేటు ఆసుపత్రుల్లో చిన్నపాటి జబ్బులకు కూడా వేలాది రూపాయలు ఖర్చు చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న రోగులకు చిన్నపాటి జబ్బులను కూడా తిరుపతి రెఫెర్ చేయడం కారణంగా రోగులు వారి బంధువులు ఇబ్బందులు పడుతున్నారని,మదనపల్లి పరిసర ప్రాంతాల్లో ప్రమాదాలు జరిగితే 108 అంబులెన్సులు అందుబాటులో లేకుండా పోతున్నా యని ఆరోపించారు.ేకసులు రెఫెర్ చేయడం తగ్గించాలన్నారు. ఆసుపత్రిలో స్కానింగ్ సౌకర్యం ఉన్నా కూడా ప్రైవేటు స్కాన్ సెంటర్లకు డాక్టర్లు పంపుతున్నా రని తద్వారా ప్రైవేటు స్కాన్ సెంటర్ల నుంచి డాక్టర్లకు సీల్డ్ కవర్లు అందుతున్నా యని ఆరోపించారు.దీనిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు మరియు సెక్యూరిటీ గార్డులకు,స్టాప్ నర్సులకు,ఎంఎన్ఓ,ఎఫ్ఎన్ఓలకు ఐదు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలని, వేతనాలు చెల్లించడంలో నిర్లక్ష్యం చేస్తున్న ప్రైవేటు సంస్థలను,ఏజెన్సీలను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, వ్యవసాయ కార్మిక సంఘం మదనపల్లి డివిజన్ కార్యదర్శి చంద్రశేఖర్,భవణ నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మురళి తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా అమ్ముతున్న యువకుడు అరెస్ట్



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : నాటు సారా అమ్ముతున్న యువకున్ని అరెస్టు చేసినట్లు మదనపల్లె తాలూకా ఎస్ఐ వెంకటష్ తెలిపారు. పట్టణంలోని బెంగళూరు రోడ్డు, నక్కలదిన్నె తండాకు చెందిన మునికుమార్ నాయక్ (21) అక్రమంగా నాటు సారా తీసుకు వచ్చి స్థానికులకు విక్రయిస్తు న్నట్లు ముందస్తు సమాచారం అందిందన్నారు. వెంటనే సిబ్బందితో వెళ్లి మునికుమార్ ఇంట్లో శోధాలు జరిపి,అమ్మకానికి సిద్ధంగా ఉన్న 8 లీటర్ల సారాస్వాధీనం చేసుకుని, అరెస్టు చేసినట్లు తెలిపారు.